అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును. సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 301 | 12-12-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## ముగిసిన తొలివిడత

# పంచాయతీ పోలింగ్

2 లో..

### భారీగా తరలి వచ్చి ఓటేసిన గ్రామీణం

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అయ్యింది.



## కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం

# రేవంత్ భేటీ

- ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ
- మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం

2 లో..

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు.





2

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

## ఆందోళనకరంగా

# అమిత్ షా తీరు

### ఆయన భాష కూడా సరిగా లేదు

### విపక్ష నేత రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని. .అమిత్ షా



ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు. 'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చే సిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలని అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి.



2

## ఇండిగో బంపర్ ఆఫర్

ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్

## కబ్జా చేసినట్లు రుజువు చేస్తే జైలుకెళతా

### కబ్జా చేసినట్లు రుజువు చేస్తే జైలుకెళతా

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడ లేదని.. తానేంటో ప్రజలకు తెలుసునని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. తాను కబ్జాలకు పాల్పడినట్లు వస్తున్న ఆరో పణలను ఆయన తోసిపుచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐడీపీఎల్ భూముల కబ్జాపై తనపై ఇద్దరు నేతలు అసత్య ప్రచారం చేయిస్తు న్నారని మండిపడ్డారు. ఆ భూముల్లో నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఆ భూముల్లో తాను గజం జాగా కబ్జా చేశానని నిరూపిస్తే.. తాను జైలుకెళ్లేందుకు సిద్ధమని చెప్పారు. రూ. 4 వేల కోట్ల విలువైన భూ వివాదంపై లోతుగా దర్యాప్తు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పాల్పడుతున్నారని తాను గతంలోనే చాలాసార్లు ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అక్కడ స్థానికంగా ఉంటున్న ఇంద్రనగర్ 70 ఏళ్ల క్రితం ఏర్పడిందని తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజల కోసం డ్రైనేజీ, రహదారుల సౌకర్యం కల్పించాలంటూ జీహెచ్ ఎంసీ నుంచి గతంలో నిధులు తీసుకొచ్చానని వివరించారు.




2

## నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

## 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన



6

## కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నాంపల్లిలోని ప్రత్యేకకోర్టు గురువారం నాన్



బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై ఈ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అనంతరం ఈ కేసు విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరి 5వ తేదీకి నాంపల్లి ప్రత్యేక కోర్టు వాయిదా వేసింది.

## లోక్‌సభలో ఈ-సిగరెట్ దుమారం

### అనురాగ్ ఠాకూర్ ప్రస్తావన..స్పీకర్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

పార్లమెంట్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ.. సభా పరిసరాల్లోనే ఈ–సిగరేట్ తాగినట్లు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన ఈ విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా ముందు ప్రస్తావించారు. అయితే ఆ ఈ–సిగరెట్ తాగిన వ్యక్తిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ బిర్లా పేర్కొన్నారు. ఇలా ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీ అడిగిన సమయంలో బీజేపీ ఎంపీ ఆ విషయాన్ని గుర్తు చేశారు. సభలో ఈ–సిగరెట్లకు అనుమతి ఉందా అని ఎంపీ అనురాగ్.. స్పీకర్ బిర్లాను అడిగారు. లేదు అని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే గత కొన్ని రోజుల నుంచి టీఎంసీ ఎంపీ సభలో ఈ–సిగరెట్ తాగుతున్నట్లు ఎంపీ ఠాకూర్ ఆరోపించారు. ఆ ప్రతిపక్ష ఎంపీపై చర్యలు తీసుకోవాలని అనేకమంది బీజేపీ సభ్యులు డిమాండ్ చేశారు. భారీగా నినాదాలు రావడంతో.. సభ్యుల్ని స్పీకర్ బిర్లా శాంతపరిచారు. హుందాగా వ్యవహరించాలన్నారు.

## ప్రజాసేవకు అంకితమైన

# నేత ప్రణబ్ ముఖర్జీ

### జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి.. ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన తొలివిడత పంచాయతీ పోలింగ్

## భారీగా తరలి వచ్చి ఓటేసిన గ్రామీణం



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అయ్యింది. రాత్రి వరకు పోలింగ్ ఫలితాలు ప్రకటించి.. ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు. తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 12,960 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఇకపోతే పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూల్లలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఇక మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోటీ చేస్తుండగా.. 12, 960 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే, ఒక గ్రామ పంచాయతీ, పది వార్డుల్లో ఎన్నికలను నిలిపివేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. 56,19,430 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 27,41,070, మహిళలు 28,78,159, ఇతరులు 201 మంది ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారుల ను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్టు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగించిట్టు చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

## సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభాకర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్దార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# ఇండిగో బంపర్ ఆఫర్

## ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్

న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి

కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టు(ంతిసూనీసబి)ల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(ఆఉఅం) మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన ట్రైలో ప్రయాణించేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.




# కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ

## ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ

## మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం



న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

# నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

## కొన్ని రాష్ట్రాల్లో పొడిగించిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు గురువారంతో ముగిసింది. తమిళనాడు, గుజరాత్‌లలో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ సర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 'సర్' గడువును పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. రెండో దశ కింద మొత్తం 12 రాష్ట్రాల్లో, యూటీల్లో 'సర్' పక్రియ చేపట్టింది ఈసీ. అందులో భాగంగా డిసెంబర్ 11లోగా పూర్తి చేయాలని నిర్ణయించింది. గోవా, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్‌లలో ఈ గడువు ముగిసింది. ఈ నాలుగు రాష్ట్రాల ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16 ప్రచురించనున్నట్టు ఈసీ తెలిపింది. 2026లో పశ్చిమ్ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో.. 'సర్' గడువు పొడిగిస్తారని అంతా భావించారు. కానీ, ఈసీ ఆ అవకాశం లేకుండా చేసింది. తాజా పొడిగింపునకు ముందు ఈసీ కేరళ షెడ్యూల్‌ను సవరించింది. డిసెంబర్ 18 వరకూ గడువు నిర్దేశిరచింది. ఈనెల 23న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామని పేర్కొంది.

# వంటింటి సామాన్లతో సిద్ధంగా ఉండండి

## సర్‌లో ఓట్లు తొలగిస్తే దాడి చేయండి

## మహిళలకు మమతా బెనర్జీ పిలుపు

కోల్‌కతా,

: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ మరోమారు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా గురువారం మహిళలను ఉసిగొల్పారు. ఆ సవరణ తర్వాత ఓటరు జాబితాలో పేర్లు తొలగింపునకు గురైతే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారా..? ఎన్నికల సమయంలో దిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి మిమ్మల్ని బెదిరిస్తారు. జాబితాలో మీ పేరు లేకపోతే..మీ వద్ద వంటగదిలో వాడే పరికరాలు ఉన్నాయికదా..! వంటచేసేటప్పుడు వాడే ఆ పరికరాలు మీ బలం. మహిళలు ముందుండి పోరాడుతారు. మగవారు వారివెనక ఉంటారు. మహిళలా లేక భాజపానా..? ఎవరు బలవంతులో చూడాలని అనుకుంటున్నాను. నేను లౌకికవాదాన్నే నమ్ముతాను. ఇక్కడి ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో భాజపా డబ్బు వాడి, వేరే రాష్ట్రాల నుంచి మనుషుల్ని దింపుతుంటుంది. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాశ్ చంద్రబోస్ వంటివారు ఏనాడు ప్రజలను విభజించేలా వ్యవహరించలేదు. మరి మీరంతా ఎవరు..? భారత స్వాతంత్య్రం కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారు. ఇప్పుడు భారత పౌరులుగా నిరూపించుకోవాలని కృష్ణానగర్ ప్రాంతంలో నిర్వహించిన ర్యాలీలో దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో భాజపా ఎంపీలకు ఇటీవల ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) దిశానిర్దేశర చేశారు. ఆ పక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు.



# అజ్ఞాతం వీడిన నోబెల్ శాంతి గ్రహీత మచాడో

## నార్వేలో ప్రత్యక్షమై..మద్దతుదారులకు అభివాదం

## తల్లి తరపున ఓస్లోలో అవార్డు స్వీకరించిన కూతురు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వెనెజువెలా విపక్ష నేత మరియా కొరినీ మచాడో అజ్ఞాతం వీడారు. దాదాపు ఏడాది పాటూ అజ్ఞాతంలో ఉన్న ఆమె తాజాగా నార్వేలో ప్రత్యక్షమయ్యారు. నార్వేలోని ఓ హోటల్ వద్ద బహిరంగంగా కనిపించారు. ఈ మేరకు తన మద్దతుదారులకు అభివాదం చేశారు. కాగా, ఈ ఏడాది నోబెల్ బహుమతి మచాడోను వరించిన విషయం తెలిసిందే. బుధవారం నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మచాడో హాజరుకాలేదు. దీంతో ఆమె కుమార్తె నోబెల్ బహుమతిని స్వీకరించారు. ఇక ఈ కార్యక్రమం జరిగిన కొన్ని గంటల్లోనే మచాడో అజ్ఞాతం వీడి పబ్లిక్‌లోకి వచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. వెనెజువెలాలో మదురో నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా అనేక ఏళ్లుగా సాగుతున్న ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమానికి మచాడో సారథ్యం వహిస్తున్నారు. ఆమె బెదిరింపులను ఎదుర్కోవడమే కాక అరెస్టు కూడా అయ్యారు. ప్రయాణ నిషేధాలను, రాజకీయ వేధింపులను ఎన్నో ఎదుర్కొన్నారు. ఇన్ని కష్టాలను తట్టుకుని కూడా ఆమె వెనెజువెలాలోనే ఉండి ఉక్కు మహిళగా గుర్తింపు పొందారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీ చేయకుండా నిషేధం విధించారు. తమదే నిజమైన విజయమని ప్రతిపక్షం ప్రకటించుకున్నప్పటికీ మదురో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రతిపక్షాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలతో మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలైన మచాడో 2013లో సహవ్యవస్థాపకురాలిగా వెంటే వెనెజువెలా పేరిట ఓ రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి దాని జాతీయ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న సిఎం చంద్రబాబు

## ఓర్వలేకనే వైసిపి నేతల విమర్శలు: ఎమ్మెల్యే యార్లగడ్డ

అమరావతి, అక్షరకలం ప్రతినిధి

:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం రివ్యూ మీటింగ్‌లు పెడుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టం నుంచి గట్టెక్కించి మళ్లీ గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి వారి కెరీర్‌కు భరోసా ఇచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. గత అమెరికా పర్యటనలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఒక్క రోజు మాత్రమే చేసి మిగతా రోజుల్లో పరిశ్రమల కోసమే కృషి చేశారని చెప్పుకొచ్చారు. లోకేష్ ఇటీవల మూడు రోజుల్లోనే గూగుల్, ఆడోబ్, ఇన్‌టెల్, ఓపెన్ ఏఐ సహా దాదాపు 18 ప్రపంచ దిగ్గజ కంపెనీల సీఈఓలతో సమావేశమై పెట్టుబడుల కోసం రాష్ట్రానికి ఆహ్వానించారన్నారు. అంతర్జాతీయ కంపెనీల యజమానులతో లోకేష్ సమావేశం కావడం జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు కేవలం ఈర్ష్యతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఆ నగరాన్ని నేడు 2 లక్షల 90 వేల కోట్ల ఐటీ ఎగుమతులు చేసేలా చేసింది చంద్రబాబు నాయుడు కాదా అని ప్రశ్నించారు. ఆయనే స్ఫూర్తితో లోకేష్ బాబు గూగుల్‌ను వైజాగ్‌కు తీసుకొచ్చి ఆ నగరాన్ని పెట్టుబడుల స్వర్గధామం చేయబోతున్నారని అన్నారు. వైసీపీ మంత్రులు తమ హయాంలో ఎన్నిసార్లు రివ్యూ మీటింగ్‌లు పెట్టారో గణాంకాలతో చర్చకు రావాలని సవాల్ చేశారు. లోకేష్ బాబు తన వ్యక్తిగత పర్యటనలకు సొంత నిధులు వాడుతున్నారు తప్ప, ప్రభుత్వ డబ్బు వాడుకోవడం లేదని తెలిపారు. లోకేష్ ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని ఛాలెంజ్ చేశారు. ఓటమి తర్వాత కౌంటింగ్ సెంటర్ నుంచి వెళ్లిపోయి ఏడాది పాటు గుడివాడ మొహం చూడకుండా దాక్కున్న నాయకుడు ప్రజాతీర్పును గౌరవించలేదంటూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యలు చేశారు.

# గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

## బంగారం, వెండి ధరల దూకుడు

### రెండు లక్షలకు చేరువలో కిలో వెండి




**న్యూఢిల్లీ,**

దేశీయంగా బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. వెండి దూకుడు మామూలుగా లేదు. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళుతోంది.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు పెరిగాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా రేట్లలో కోత ఉన్నప్పటికీ.. భవిష్యత్ వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో బంగారం ధరలు స్వల్ప మొత్తంలో పెరగ్గా.. వెండి మాత్రం సరికొత్త గరిష్ఠాలను తాకింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్‌గోల్డ్ ఔన్సు 4,216 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో గురువారం మధ్యాహ్నం నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,19,350 పలుకుతోంది. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళుతోంది.

## నరసాపురం వరకు వందేభారత్ పొడిగింపు

### 15 నుంచి జనవరి 11 వరకు అమలు

**చెన్నై,**

చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుపుతున్న వందే భారత్ రైళ్లను పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వరకు తాత్కాలికంగా పొడిగించారు. ఈ మేరకు దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో... నెం.20677 చెన్నై సెంట్రల్-నరసాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15



నుంచి జనవరి 11వ తేది వరకు చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయల్దేరి 7.05 గంటలకు రేణిగుంట, 8.29 గంటలకు నెల్లూరు, 9.43 గంటలకు ఒంగోలు, 11.08 గంటలకు విజయవాడ(÷ఎతితీజాజీలిజీటజీ), మధ్యాహ్నం 12.29 గుడివాడ, 1.14 గంటలకు భీమవరం టౌన్, 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. మరుమార్గంలో, నెం.20678 నరసాపురం-చెన్నై సెంట్రల్ వందే భారత్ ఈ నెల 17 నుంచి జనవరి 11వ తేది వరకు నరసాపురం(ఔజీసజీబజూబీసజీప)లో మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.19 గంటలకు భీమవరం టౌన్, సాయంత్రం 4.04 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ, 6.29 గంటలకు ఒంగోలు, రాత్రి 7.39 గంటలకు నెల్లూరు, 9.50 గంటలకు రేణిగుంట, 11.45 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుందని దక్షిణ రైల్వే తెలిపింది.

## అనంతపురం జిల్లాలో దారుణం

### నలుగురు ఇంటర్ విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

### హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు..పరిస్థితి విషమం

**అనంతపురం,**

అనంతపురం జిల్లాలో దారుణం జరిగింది. కేఎస్ఆర్ జూనియర్ కాలేజీలో నలుగురు బాలికలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. నలుగురు విద్యార్థినులు వాస్మోల్ తాగి ఆత్మహత్యయత్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలో తాడిపత్రి మండలానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు చదువుతున్నారు. విద్యార్థినుల గురించి తల్లిదండ్రులకు వార్డెన్ వసంత ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థినులు భయపడి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం గమనించిన వార్డెన్ వెంటనే వారిని చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలికల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకుని ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు విద్యార్థినుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. బాలికల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు కుటుంబ సభ్యులు. ఈ ఘటనతో మిగతా విద్యార్థినులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## జిల్లాలో ఎన్నికల తీరును పరిశీలించిన అధికారి

**నారాయణపేట,**

పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నారాయణపేట జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు కొనసాగింది. గడువులోగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లను క్యూలైన్లో ఉంచి వారికి టోకెన్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి మద్దూరు మండలంలోని పెదిరిపాడు, చెన్నారెడ్డి పల్లి, కొత్తపల్లి మండల కేంద్రం, కొత్తపల్లి తండా లోని పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించి పోలింగ్ పక్రియను పరిశీలించారు. పోలింగ్ నమోదు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓటర్లతో ఆమె మాట్లాడి సౌకర్యాల గురించి ఆరా తీశారు.

## కెనడియన్ పెట్టుబడులపై చర్చ

**అమరావతి,**

కెనడియన్ పెట్టుబడులకు సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ముందుకెళ్తొందని తెలిపారు. ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. 1053 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉందని తెలిపారు. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయని



వెల్లడించారు. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని చెప్పుకొచ్చారు. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడిదారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఒట్టావాలో పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని పారిశ్రామిక సంస్థల సీఈవోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్ స్థాయి ప్రతిష్ఠను బలోపేతం చేయడానికి కృషిచేస్తోందని బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్ తెలిపారు. ఇంధనం, ఆర్థిక, సాంకేతికత, తయారీ వంటి విభిన్న రంగాల నుంచి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. కృత్రిమ మేధస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డి హైదర్ పేర్కొన్నారు.

## భవానీ భక్తులతో ఇంద్రకీలాద్రి కిటకిట

### దీక్షల విరమణకు భారీగా చేసుకున్న భక్తులు

**విజయవాడ,**

విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం భవానీ భక్తులతో కిటకిటలాడింది. భవాని దీక్ష విరమణలు గురువారం నుంచి 5 రోజులపాటు కొనసాగనున్నాయి. దీంతో వారంతా భారీగా తరలివస్తున్నారు. ఇంద్రకీలాద్రిలో 11వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు భవానీ దీక్షా విరమణలు ఉండటంతో దేవస్థానం పాలక మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అగ్ని ప్రతిష్టాపనతో ఇరుముడులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. హోమ గుండాలను దుర్గగుడి ఈవో, చైర్మన్, ఆలయ స్థానాచారి వెలిగించారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో మార్మోగుతోంది ఇంద్రకీలాద్రి. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనా నాయక్, చైర్మన్ బొర్రాగాంధీ మీడియాతో మాట్లాడారు. భవానిల దీక్ష విరమణ సందర్భంగా.. ఇరుముడిని సమర్పించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఏడాది భవానీల సంఖ్య పెరుగుతోందని వివరించారు.



ఇరుముడలను సమర్పించడానికి మూడు హోమగుండాలను ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. 41 రోజులపాటు నియమ నిబంధనలు పాటిస్తూ భవానీలు మాలధారణ చేశారని తెలిపారు. భవాని భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు, వెయిటింగ్ హాల్స్, అదనపు పార్కింగ్, 19 ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఏపీ నలుమూలల నుంచి 7 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పుకొచ్చారు. లక్షలాదిగా తరలివచ్చే భవానీలకు తాగునీరు, ప్రసాదం కొరత లేకుండా అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. 950 మంది క్షురకులు 4,000 మంది పోలీసు సిబ్బంది, 370కు పైగా సీసీ కెమెరాలతో భద్రతను పటిష్ఠం చేశామని పేర్కొన్నారు. అన్ని అర్జిత సేవలు డిసెంబర్ 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిలిపివేశామని తెలిపారు. గిరి ప్రదక్షిణ మార్గంపై వివరాలను అందించే భవానీ దీక్ష 2025 మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 9 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. భక్తులకు ఎప్పటిక ప్పుడు మానిటరింగ్ చేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని అన్నారు. సామాన్య భక్తుడికి పెద్దపీఠం వేశామని .. భవానీల కోసం ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్

### మాచర్ల కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు

**పల్నాడు,**

వైసిపి నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి కోర్టులో లొంగిపోయారు. గురువారం ఉదయం పల్నాడు జిల్లా మాచర్లలోని జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టుకు వారిద్దరూ వచ్చారు. ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి (ఏ6), ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (ఏ7) సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరులు చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అనంతరం వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా నవంబర్ 28న సుప్రీంకోర్టు వీరి ముందస్తు బెయిల్‌ను రద్దు చేసి, రెండు వారాల్లోగా కింది కోర్టు ముందు లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగియనుండటంతో పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. దానితోపాటు పోలీస్ యాక్ట్ 30ను అమలు చేస్తున్నారు. . పలువురు వైసీపీ నాయకులకు ముందస్తు చర్యల్లో భాగంగా హౌజ్ అరెస్టు చేశారు.

## హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు

### ఉదయ్ నాగరాజు ఎన్నికపై కెటిఆర్ అభినందనలు

**హైదరాబాద్,**

బ్రిటన్ ఎగువ సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు ఉదయ్ నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ఆయన ప్రస్థానాన్ని కొనియాడారు. ఇంగ్లండ్ రాజు చేతుల మీదుగా హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా నామినేట్ అయినందుకు ఉదయ్ నాగరాజు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. యూకేలో




పబ్లిక్ ఆఫీస్ కోసం పోటీ చేయడం దగ్గరి నుంచి మొదలుకొని.. నేడు ఈ అరుదైన గౌరవం దక్కించుకోవడం వరకు ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కొత్త బాధ్యతల్లో మీకు అంతా మంచే జరగాలని, మరిన్ని విజయాలు సాధించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఉదయ్ నాగరాజు స్వస్థలం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం శనిగరం. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో హనుమంత రావు-నిర్మలాదేవి దంపతులకు జన్మించారు. ఆయన వరంగల్, హైదరాబాద్‌లో చదువుకున్నారు. బ్రిటన్‌లోని ప్రముఖ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ చేశారు. ఆయన ఏఐ ప్రభావాన్ని ముందే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ పేరుతో థింక్ ట్యాంక్‌ని నెలకొల్పారు. అలాగే, అంతర్జాతీయ స్థాయిలో వక్తగా పేరుపొందారు. ఇక హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు సభ్యులను ప్రధాని సలహా మేరకు ఇంగ్లండ్ రాజు నామినేట్ చేస్తుంటారు. రాజకీయ పార్టీలు, స్వతంత్ర కమిటీ, ప్రజల నుంచి సైతం నామినేషన్లు వస్తుంటాయి. నైపుణ్యం, అనుభవం, దేశానికి చేసిన సేవ ఆధారంగా హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి ఎంపిక చేస్తారు. బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ పని చట్టాలను రూపొందించడం, ప్రభుత్వాన్ని పర్యవేక్షించడం, తదితర అంశాలపై చర్చించడం వంటి విధులు నిర్వహిస్తుంది.

## బ్యాలెట్‌లో కనిపించని గుర్తు

### వార్డు ఎన్నిక నిలిపివేత

**నాగర్‌కర్నూల్,**

జిల్లాలోని వెల్దండలో ఓ వార్డులో ఓటింగ్ నిలిచిపోయింది. మండలం కుప్పగండ్ల గ్రామ పంచాయతీలోని పదో వార్డులో అభ్యర్థికి గుర్తు కేటాయించ లేదు. వార్డు సభ్యుడి ఎన్నికకు ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు. అయితే, ఎన్నికల సంఘం తరఫున వచ్చిన బ్యాలెట్ పత్రాలత్లో యాదయ్య అనే అభ్యర్థికి కేటాయించిన గుర్తు కనిపించలేదు. దాంతో ఓటర్లంతా షాక్ అయ్యారు. ఒక అభ్యర్థికి గుర్తు కేటాయించపోవడంతో సదరు అభ్యర్థి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలింగ్‌ను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

## నకిలీ మద్యం కేసులో టిడిపి నేత అరెస్ట్

**రాయచోటి**

అన్నమయ్య జిల్లా ములకలచెరువులో బయటపడ్డ నకిలీ మద్యం తయారీ కేసులో టిడిపి నేత జయచంద్రారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఆయన్ను బెంగళూరులో ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరు నుంచి రోడ్డు మార్గంలో తంబలపల్లి కోర్టుకు తీసుకు వస్తున్నారు. నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావుకు జయచంద్రారెడ్డి ఆర్థిక సహకారం, అండదండలు అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటివరకు 31 మంది నిందితులను అరెస్ట్ చేయగా.. జయచంద్రారెడ్డి అరెస్ట్‌తో ఆ సంఖ్య 32కి చేరింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# రాహుల్ కన్నా ప్రియాంక బెటర్ !

లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించడ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల



సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా  నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను  నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

## సాధారణ ఎన్నికలను మించి స్థానిక ఎన్నికల ప్రచారం

**ఆదిలాబాద్,**

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారంతో తొలివిడత ఎన్నికల ప్రచారం ముగిసింది. గురువారం ఉదయం తొలివిడత ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రారంభంకానుంది. తొలి విడత కింద 6 మండలాల పరిధిలో 166 గ్రామ పంచాయతీలు, 1390 వార్డు మెంబర్ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అభ్యర్థులు ఓటర్ల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సొంతంగా మేనిఫెస్టోలను రూపొందిస్తూ.. ప్రచారం చేపట్టడం విశేషం. ఒప్పంద పత్రాలు, బాండ్ పేపర్లను రాసి ఇస్తున్న వైనం గతంలో ఎప్పుడూ లేదు. వివిధ రకాల ప్రలోభాలతో ఓటర్లకు ఎర వేస్తున్నారు. ప్రశాంతంగా ముగిసిన తొలివిడత ఎన్నికల ప్రచారం ముగియడంతో రాత్రి వేళల్లో నేరుగా కలుసుకుని ఓటును అభ్యర్థించారు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్లను రాబట్టేందుకు అభ్యర్థులు దేనికైనా తగ్గేదే లేదంటున్నారు. అప్పులు చేసి మరీ ఎన్నికల్లో నెగ్గేందుకు సిద్ధమవుతున్నారు. తొలివిడత ఎన్నికలు జరగే గ్రామాల్లో అభ్యర్థులు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న అభ్యర్థులు ప్రధాన పార్టీల మద్దతుతో గెలిచేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. మద్దతు ఇచ్చి గెలిపిస్తే ఊరిని బాగు చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు. అయితే గత పక్షం రోజులుగా సాగిన మొదటి విడత ఎన్నికల ప్రచారం మంగళవారంతో ప్రశాంతంగా ముగిసింది. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, అసంపూర్తిగా ఉన్న ఆలయాలు, కుల సంఘ భవనాల నిర్మాణం పనులపై హామీలు ఇస్తున్నారు. అలాగే తమను గెలిపిస్తే గ్రామాల్లో చేపట్టే పనులకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో జోరుగా వైరల్ చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**వికారాబాద్,**

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులతో బుధవారం తన నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 20 పంచాయతీలు ఏకగ్రీవం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా పాలనలో భాగంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సదుపాయం, గ్యాస్ సిలిండర్, రుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. పరిగి మీదుగా రైల్వే ట్రాక్ ఏర్పాటుకు సర్వే పూర్తయిందని, త్వరలోనే ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు అమలుచేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ అభ్యర్థులనే గెలిపించండి

**బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**మంచిర్యాల,**

బీఆర్‌ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తాండూర్ మండలం బీఆర్‌ఎస్ నాయకులకు సూచించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని పలు గ్రామాలలో బీఆర్‌ఎస్ మద్దతు తీసుకొని పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం మంగళవారం రాత్రి మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశర చేశారు.బీఆర్‌ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులకోసం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన వాగ్దానాలు మర్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. మరోమారు బూటకపు వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని, అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసిన ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని దుర్గం చిన్నయ్య కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులు, తదితరులున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యల వల్ల కాంగ్రెస్ సర్కారుపై రైతులు, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూర్ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం రాత్రి తాండూర్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దత్తాత్రేయ రావు నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. దుర్గం చిన్నయ్య వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. బెల్లంపల్లి నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో తాను చేసిన అభివృద్ధి మాత్రమే ప్రజలు గుర్తు చేస్తున్నారని, కాంగ్రెస్ పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో సర్పంచ ఎన్నికలు

**జగిత్యాల,**

ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్.లత సూచించారు. అధికారుల సూచనలు పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ బీఎస్.లత తెలిపారు. మొదటి విడత మెట్‌పల్లి మండలంలో జరిగే సర్పంచ్ ఎన్నికల ఎన్నికల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్టిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పోలీస్ బృందాలను నియమించినట్లు, పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను బిగించినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్‌నీతూ, పురపాలక కమిషనర్ మోహన్, తదితరులు ఉన్నారు.

## అందరూ ఓటేయడానికి రండి

**యాదాద్రి భువనగిరి,**

గ్రామాల్లో ప్రజలకు సేవ చేసే మంచి వ్యక్తులను ఎన్నుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటేయడానికి రావాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దన్నారు. ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయని అన్నారు. వలిగొండ, ఆత్మకూరు మండలాల్లో ఆయన పర్యటించారు. పోలింగ్ సామగ్రి, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్?ను పరిశీలించారు. అనంతరం స్వీప్ 2025లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలంలోని సర్వేపల్లిలో మోడల్ పోలింగ్ బూత్ ని పరిశీలించారు. పోలింగ్ బూత్ ముందు పచ్చని మొక్కలతో ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు మంచి నీటి సదుపాయం, టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీవో నాగిరెడ్డి ఉన్నారు.

## వడ్డమాను గ్రమంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్

**అమరావతి**

రాజధాని అమరావతిలోని తుళ్ళూరు మండలంలో మంత్రి నారాయణ బుధవారం పర్యటించారు. వడ్డమాను గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు రైతులు అంగీకారం తెలిపారు. అయితే కౌలు ప్యాకేజీ పెంచాలని మంత్రికి రైతులు వినతి చేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు తమ పాసుపుస్తకాలను మంత్రి నారాయణకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏడు గ్రామాల్లో 16.666 వేల పైచిలుకు భూమి అవసరమన్నారు. 2014 -19 లో రాజధాని రైతుల సలహాలతో పాలసీ నిర్ణయించామని.. అదే విధంగా రైతులతో చర్చించి వారి నిర్ణయాల ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ప్రభుత్వం మారటం వలన గత ప్రభుత్వం కేసుల వల్ల జాప్యం జరిగిందన్నారు. తమ పరిధిలో చేయగలిగిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైన్లు సరి చేయమని రైతులు కోరారని.. అది పూర్తి చేస్తామని చెప్పారు. 29 గ్రామాలను అభివృద్ధి చేయడానికి రూ.900 కోట్లు అవసరమని తెలిపారు. ఆరు నెలల్లో తొమ్మిది గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. వడ్డమాను గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతులు ఏ విధంగా అడిగితే అలా అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## గ్రామాల్లో సర్పంచ్‌ల ఇష్టానుసారం

**చర్యలకు డిప్యూటి సిఎం ఆదేశం**

**అమరావతి,**

పంచాయతీరాజ్ సిబ్బంది విషయంలో పలువురు సర్పంచ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారంపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో మాటా మాంతీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారంటూ పవన్ దృష్టికి పంచాయతీ రాజ్ సిబ్బంది తీసుకెళ్లారు. నెలంతా కష్టపడి పని చేసినా జీతాలు, బిల్లుల విషయంలో కొన్ని చోట్ల సర్పంచ్‌లు ఇబ్బందులు పెడుతున్నారని.. సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు కూడా అందడం లేదని తెలియజేశారు. సర్పంచ్‌లు చెప్పిన విధంగా పంచాయతీ సెక్రటరీలు పని చేస్తూ సిబ్బందిని, కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని పంచాయతీ రాజ్ సిబ్బంది పవన్‌కు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక నుంచి పని చేసిన వారికి ఎక్కడా జీతాలు ఆగకుండా సకాలంలో అందేలా చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. హెచ్చరికలు చేసిన తరువాత కూడా సర్పంచ్‌లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## కాలేజీ భవనంపై నుంచి కిందపడ్డ విద్యార్థి

**తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు**

**తిరుపతి,**

చంద్రగిరి మండలం అగరాల సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కాలేజ్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ విద్యార్థి కాలేజ్ భవనంపై నుంచి వెనుక వైపున ఉన్న పైపుల సాయంతో కిందకు దిగేందుకు ప్రయత్నించాడు. అయితే పట్టుతప్పి సదరు విద్యార్థి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గుర్తించిన కాలేజీ యాజమాన్యం విద్యార్థిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పై నుంచి కింద పడటంతో విద్యార్థి చెవి, ముక్కు, నోటి నుంచి రక్తస్రావం ఎక్కువ కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. తిరుపతి అమరా ఆస్పత్రిలో విద్యార్థికి చికిత్స అందుతున్నట్లు సమాచారం. అయితే అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడ్డ విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న మహిధర్ రెడ్డిగా గుర్తించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలానికి చెందిన వ్యక్తిగా సమాచారం. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులకు కళాశాల సిబ్బంది సమాచారం అందించింది. వెంటనే వారు ఆస్పత్రికి చేరుకుని తమ బిడ్డ పరిస్థితి గురించి తెలిసి కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే చంద్రగిరి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు విద్యార్థి భవనంపై నుంచి పైపులు పట్టుకుని కిందకు ఎందుకు దిగాల్సి వచ్చింది?... అసలు ఏం జరిగింది అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే కాలేజ్ విద్యార్థి ఒక్కసారిగా పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడటంతో తోటి విద్యార్థులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## ఇంటికో పారిశ్రామిక వేత్తకాదు..

**ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తల సబ్సిడీ చెల్లించండి**

**దీక్షా శిబిరం వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు**

**గుంటూరు,**

ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల సబ్సిడీ విడుదలపై ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మంగళగిరి ఏపీఐఐసీ భవనం గేటు వద్ద రాష్ట్రవ్యాప్తంగా 8,000 మంది ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 100 శాతం సబ్సిడీ చెల్లించాలని ఏపీ జేఏసీ ఆధ్వర్యంలోనిరవధిక ధర్నా చేపట్టారు. ఈ శిబిరాన్ని సందర్శించిన శ్రీనివాసరావు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇంటికొక పారిశ్రామిక వేత్తను చేస్తానని చంద్రబాబు నాయుడు చెప్పటం బాగానే ఉందని, ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఇవ్వవలసిన సబ్సిడీలను విడుదల చేయాలని అన్నారు. విడుదల చేయకపోవడం వలన పారిశ్రామికవేత్తలు వీధుల బయట తిరుగుతూ ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. ఏ రకమైన సహాయ సహకారాలనైనా అందిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సబ్సిడీలు చెల్లిస్తారని ఆశపడ్డారని? కానీ క్రమక్రమంగా అవి ఆవిరై పోయాయని తెలిపారు. దీంతో పారిశ్రామికవేత్తలుగా ఉన్న ఎస్సీ ఎస్టీ మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి దుర్భర పరిస్థితి ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. చంటి పిల్లలతో ఇక్కడకు వచ్చి ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రావలసిన చెల్లింపులు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడకు వచ్చినవారిని వాష్ రూములకు కూడా పోనివ్వకుండా అధికారులు వారిపై జులుం ప్రదర్శించడం దారుణమన్నారు. కులవివక్ష చూపుతున్నారని

విమర్శించారు. కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు. ఇక్కడ కూర్చొని అన్నం తింటున్న ప్లేట్లను విసిరి వేయడం దారుణమైన చర్య అన్నారు. కనీసం మానవ హక్కుల కూడా లేకుండా ఇక్కడ అధికారి యంత్రాంగం ఉందని ధ్వజమెత్తారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఇక్కడ ఉన్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమా? అగ్రవర్ణ ప్రభుత్వమా అని ప్రశ్నించారు. పెద్ద కంపెనీలకు వందల కోట్ల రూపాయలను పూర్తిగా చెల్లించడం జరిగిందని అన్నారు. దీన్ని బట్టి చూస్తే సామాజికంగా అణిచివేసేందుకు ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. 600 కోట్ల రూపాయలు చెల్లించడానికి డబ్బులు లేకపోవడం దారుణమన్నారు. గూగుల్ కు 22 వేల కోట్ల రూపాయలు ఇవ్వడానికి ఎక్కడ నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా పరిపాలన చేస్తున్నామని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం పార్టీ లాగా చూడడం దారుణమని అన్నారు. నెల్లూరులో పెంచలయ్యను హత్య చేసినా ఖండించలేని పరిస్థితిలో హోం మంత్రి ఉన్నారని అన్నారు. అలాంటి హోం మంత్రి ఇక్కడ మహిళలను అవమానపరుస్తున్నప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ సమస్యను సామాజికంగా అణగారిన ప్రజల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తెలియజేస్తుందని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ ?. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 100 శాతం రాయితీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే కెవిపిఎస్ తరఫున ఈ శాఖ ఉన్నతాధికారులకు లేఖలు కూడా రాయడం జరిగిందని అన్నారు. సిపిఎం నాయకులు కూడా లేఖలు రాశారని అన్నారు. అయినప్పటికీ ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. రాయితీలు విడుదల చేసే వరకు ఇక్కడే ఉండి సాధించుకోవాలని వి.శ్రీనివాసరావు కోరారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# కోహ్లీ, రోహిత్‌ల అద్భుత ప్రదర్శనతోనే విజయం

## మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసలు

సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల అద్భుత ప్రదర్శనతోనే తొలి వన్డేలో టీమిండియా విజయం సాధించిందని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. కోహ్లీ, రోహిత్‌లు విఫలమై ఉంటే టీమిండియా ఓటమిపాలయ్యేదని తెలిపాడు. సౌతాఫ్రికాతో ఆదివారం జరిగిన తొలి వన్డేలో టీమిండియా 17 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆదిలోనే ఓపెనర్ యశస్వి జైస్వాల్ వికెట్‌ను కోల్పోగా.. కోహ్లీ-రోహిత్ అద్భుతమైన భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్నారు. రెండో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. కోహ్లీ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఈ ఇద్దరి అద్భుతమైన బ్యాటింగ్‌తో టీమిండియా 349 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. అనంతరం సౌతాఫ్రికా బ్యాటర్లు విజయం కోసం ఆఖరి వరకు పోరాడారు. కానీ కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా అద్భుత బౌలింగ్‌తో జట్టుకు విజయాన్నందించారు. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. కోహ్లీ, రోహిత్ లేకుంటే టీమిండియా ఓటమిపాలయ్యేదని తెలిపాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ త్వరగా ఔటై ఉంటే తొలి వన్డేలో




టీమిండియా ఓటమిపాలయ్యేది. కోహ్లీ, రోహిత్ రాణించకుంటే టీమిండియా భారీ స్కోర్ చేసేది కాదు. 300, 350 రన్స్ చేయకుండా సౌతాఫ్రికా ఈజీగా భారత్‌ను ఓడిస్తుంది. ఈ గెలుపు క్రెడిట్ పూర్తిగా రోహిత్, విరాట్ కోహ్లీదే. యువ ఆటగాళ్లు, కుర్రాళ్లను జట్టులోకి తీసుకురావడం గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. కానీ వారు కనీసం 200 పరుగులు కూడా చేయలేరు. కాబట్టి జట్టుకు విజయాలు కావాలంటే కోహ్లీ, రోహిత్‌లను జట్టులో కొనసాగించాల్సిందే. విరాట్ కోహ్లీ సెంచరీతో ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతను ఏడు సిక్సర్లు కొట్టగా.. రోహిత్ శర్మ మూడు సిక్సర్లు బాదాడు. వారు ఒక కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సిరీస్‌కు ముందు సిడ్నీలోనూ వారు ఇదే తరహాలో రాణించారు. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ పరాజయం అనంతరం భారత జట్టు పరిస్థితి దారుణంగా తయారైంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ విజయం ఉపశమనం కలిగించింది. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్నట్లు కోహ్లీ, రోహిత్ అవసరం జట్టుకు ఉంది. కోహ్లీకి 37, రోహిత్‌కి 38 ఏళ్ల వయసు. అయినా వారు అద్భుతంగా ఆడారు. వారు గనుక పరుగులు చేయకపోయి ఉంటే సౌతాఫ్రికా ఈ మ్యాచ్‌ను చాలా సునాయసంగా గెలిచేది.'అని మహమ్మద్ కైఫ్ పేర్కొన్నారు.

# కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ స్వైరవిహారం

రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో రుతురాజ్‌గైక్వాడ్, విరాట్ కోహ్లీ సెంచరీలతో రెచ్చిపోయారు. మొదట్లో బ్యాటింగ్ చేయడానికి భారత్ బ్యాట్స్‌మెన్ కాస్త ఇబ్బంది పడ్డారు. అదే టైంలో సఫారీలు మాత్రం వైడ్‌ల రూపంలో పరుగులు సమర్పించుకోవడంతో భారత్‌పై ఒత్తిడి పడలేదు. అయితే 62 పరుగుల వద్ద భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. అప్పుడు కోహ్లీకి గైక్వాడ్ జత కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ 77 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. 105 పరుగులు వద్ద అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ 90 బంతుల్లో సెంచరీ చేశాడు. తర్వాత స్కోరు పెంచే క్రమంలో 102 పరుగులకు అవుట్ అయ్యాడు. తన ఇన్నింగ్స్‌లో 7 ఫోర్‌లు, రెండు సిక్స్‌లు కొట్టాడు. మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్ %జం% దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న రెండవ 50 ఓవర్ల మ్యాచ్‌లో ఆడుతూ విరాట్ కోహ్లీ తన 53వ వన్డే సెంచరీని సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో, అతను చరిత్రలో అత్యధిక వన్డే సెంచరీల రికార్డును తానే బద్దలు కొట్టాడు, 49 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్న సచిన్ టెండూల్కర్ కంటే నాలుగు సెంచరీలు ముందంజలో ఉన్నాడు. ఈరోజు కోహ్లీ 90 బంతులు ఎదుర్కొని, రెగ్యులర్ స్ట్రైక్ రొటేషన్, హిట్టింగ్‌తో అద్భుతమైన సెంచరీ సాధించాడు. టాప్ 5లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే యాక్టివ్ ప్లేయర్లు, ఇప్పట్లో విరాట్ నెమ్మదించే సూచనలు కనిపించడం లేదు. అతను తన ఆటను ముగించే సమయానికి ఈ సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉన్నట్టు స్పష్టమవుతోంది. మూడో స్థానంలో ఉన్న రోహిత్ కూడా తన సెంచరీల సంఖ్యను ఎంత పెంచినా మూడో స్థానం దాటి వెళ్లే అవకాశాలులేవు. రుతురాజ్ గైక్వాడ్ జాతీయ జట్టు తరపున తన తొలి సెంచరీని నమోదు చేయడం ద్వారా వ్యక్తిగత మైలురాయిని చేరుకున్నాడు. ఇండియా %ా% తరపున ఇంతకు ముందు సెంచరీలు చేశాడు, కానీ సీనియర్ జట్టు తరపున ఇది అతని తొలి సెంచరీ. న్యూ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో 77 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లు బాది ఈ ఘనతను సాధించాడు. ఈ చిరస్మరణీయ సెంచరీ సాధించడంలో, గైక్వాడ్ విరాట్ కోహ్లీతో కలిసి 150 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా నెలకొల్పాడు. వీరు ఇద్దరూ కలిసి భారత్‌ను స్థిరమైన రన్‌రేటుతో భారత్ స్కోరు పెంచడంలో కీలక పాత్ర పోషించారు. ఈ పిచ్‌పై విజయం సాధించాలంటే 300 పరుగుల మార్కును దాటాల్సి ఉంటుంది. రాంచీలో జరిగిన తొలి %ాణ×% మ్యాచ్‌లో 350 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చినా ప్రోటీస్ జట్టుకు గట్టి పోటీనిచ్చింది. ఈరోజు గెలిస్తే భారత్‌కు సిరీస్ విజయం లభిస్తుంది, ఇది ఆస్ట్రేలియాతో జరిగిన 2-1 %ాణ×% సిరీస్‌ను కోల్పోయిన తర్వాత, దక్షిణాఫ్రికాతో జరిగిన 2-0 టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తర్వాత కూడా వారికి మంచి బూస్ట్‌లా మారుతుంది.

# హార్దిక్ సెల్ఫీ కోసం గ్రౌండ్?లోకి దూసుకెళ్లిన అభిమాని

టీమ్ఇండియా ఆల్?రౌండర్ హార్దిక్ పాండ్య సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో క్రికెట్?లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. రెండు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన హార్దిక్ వచ్చీ రావడంతోనే అదిరే ఇన్నింగ్స్? ఆడాడు. ఈ టోర్నీలో బరోడాకు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్దిక్ 42 బంతుల్లోనే 77లి పరుగులతో అదిరే ఇన్నింగ్స్?తో సత్తా చాటాడు. దీంతో టీమ్ఇండియా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా మంగళవారం బరోడా- పంజాబ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్?లోనే హార్దిక్ కమ్?బ్యాక్ ఇచ్చాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని బరోడా 19.1 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఛేదనలో హార్దిక్ పాండ్య (77లి పరుగులు, 42 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) చెలరేగి ఆడాడు. ఛేదనలో ఓపెనర్లు విష్ణు సోలంకి (43 పరుగులు, 21 బంతుల్లో),శాశ్వత్ రావత్ (31పరుగులు, 18 బంతుల్లో) శుభారంభం



అందించారు. వన్‌డౌన్ బ్యాటర్ శివాలిక్ వర్మ (47బీ 31 బంతుల్లో) రాణించాడు. మ్యాచ్ జరుగుతుండగా అభిమానులు హార్దిక్ కోసం పలుమార్లు గ్రౌండ్?లోకి దూసుకెళ్లారు. మ్యాచ్ చూస్తుండగానే సడెన్?గా వారు, సెక్యూరిటీలను తప్పించుకొని గ్రౌండ్?లోకి ప్రవేశించారు. వెంటనే సెక్యూరిటీ గార్డులు, పోలీసులు వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ గందరగోళంలోనే హార్దిక్ తన అభిమానులకు సెల్ఫీ ఇచ్చాడు. అనంతరం ఆ ఇద్దరిని పోలీసులు బయటకు తీసుకెళ్లారు. అయితే ఈ సెప్టెంబర్?లో దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్? టోర్నీలో హార్దిక్ గాయపడ్డాడు. దీంతో దాదాపు రెండున్నర నెలలు ఆటకు దూరమయ్యాడు. మళ్లీ ఇవాళే గ్రౌండ్?లోకి దిగాడు. విరామం తర్వాత రీ ఎంట్రీ ఇచ్చినా, గాయం ప్రభావం కనిపించకుండా హార్దిక్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. అదిరే ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇక ఇదే నెలలో సౌతాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్?తో హార్దిక్? టీమ్ఇండియాలోకి రానున్నాడు.

# గంభీర్ నాపై ఫుల్ ప్రెజర్ పెట్టేస్తున్నాడు..

రాయ్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగనున్న రెండో వన్డే మ్యాచ్‌కు ముందు, భారత యువ బ్యాటర్ తిలక్ వర్మ తన ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర గురించి కీలక విషయాలను పంచుకున్నాడు. ప్రాక్టీస్‌లో గంభీర్ వ్యూహం గౌతమ్ గంభీర్ తనను ప్రాక్టీస్ సెషన్లలో ఉద్దేశపూర్వకంగా ఒత్తిడికి గురిచేస్తారని తిలక్ వర్మ తెలిపాడు. "గౌతమ్ సర్ నాకు ఎప్పుడూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తారు. నా దగ్గర నైపుణ్యం ఉందని, అన్ని ఫార్మాట్లలో రాణించగలనని చెబుతుంటారు. అయితే, మ్యాచ్‌లలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకునేందుకు ఆయన ప్రాక్టీస్ సెషన్లలోనే నాపై ఒత్తిడి తెస్తారు. నా సామర్థ్యంపై నమ్మకం ఉండటంతో ఆయన ఎప్పుడూ నాకు సవాళ్లు విసురుతుంటారు. ఆ మద్దతు నాకు చాలా విలువైనది," అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో కలిసి ఆడటం తన ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందని తిలక్ వర్మ చెప్పాడు. "రోహిత్ భాయ్, విరాట్ భాయ్ జట్టులో ఉంటే కాన్ఫిడెన్స్ లెవల్స్ పూర్తిగా వేరుగా ఉంటాయి. వారి వద్ద అపారమైన అనుభవం, జ్ఞానం ఉన్నాయి. వారి నుంచి సాధ్యమైనంత ఎక్కువ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను," అని ఆయన అన్నాడు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్, వికెట్ల మధ్య పరుగెత్తే తీరు గురించి ఆయనతో ఎక్కువగా చర్చిస్తానని తిలక్ తెలిపాడు. విరాట్ కోహ్లీలోని తీవ్రత అద్భుతమని, ఆయనతో కలిసి బ్యాటింగ్ చేయడం, వికెట్ల మధ్య పరుగెత్తడం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నాడు. రాంచీలో జరిగిన మొదటి వన్డేలో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ తన 52వ వన్డే సెంచరీతో రికార్డు సృష్టించగా, రోహిత్ శర్మ అర్ధశతకంతో రాణించాడు. బుధవారం రాయ్‌పూర్‌లో జరగనున్న రెండో వన్డేలో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ భావిస్తోంది. అంతకుముందు జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ అయిన సంగతి తెలిసిందే.





# మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు

టీమిండియా వెటరన్ పేసర్ మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు అన్ని ఫార్మాట్స్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని తెలిపాడు. బుధవారం ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా 37 ఏళ్ల మోహిత్ శర్మ తన నిర్ణయాన్ని వెల్లడించాడు.'ఈ రోజు నేను అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నాను. హర్యానాకు ప్రాతినిథ్యం వహించడం నుంచి భారత్ జెర్సీ ధరించి ఐపీఎల్ ఆడేవరకు సాగిన నా ప్రయాణం నాకు దక్కిన వరం.'అని మోహిత్ శర్మ పేర్కొన్నాడు. మోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై తన చివరి ఐపీఎల్ టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్ స్పందించింది. 'మీ బ్యాక్-ఆఫ్-ది-హ్యాండ్ స్లోయర్ బంతులతో డెత్ ఓవర్లలో బౌలింగ్‌ను విప్లవాత్మకం చేశారు. గొప్ప కెరీర్‌కు అభినందనలు, మోహిత్ భాయ్' అని ప్రశంసించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో




మోహిత్ శర్మ సుదీర్ఘ కాలం ఆడకపోయినప్పటికీ బౌలర్‌గా తనదైన ముద్ర వేసుకున్నాడు.




హర్యానాతో దేశవాళీ క్రికెట్ కెరీర్ ప్రారంభించిన మోహిత్ శర్మ.. భారత్‌కు కూడా ప్రాతినిథ్యం వహించాడు. కానీ ఐపీఎల్ 2013లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున మెరుగైన ప్రదర్శన చేయడంతోనే అతనికి గుర్తింపు లభించింది. ముఖ్యంగా డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అతనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. భారత్ తరఫున 2013లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో మోహిత్ శర్మ అరంగేట్రం చేశాడు. 2015 వన్డే ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. భారత్ తరఫున 26 వన్డేలు ఆడి 31 వికెట్లు, 6 టీ20ల్లో 6 వికెట్లు తీసాడు. 2015లోనే మోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. ఆ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. చివరిసారిగా అతను సౌతాఫ్రికాతో 2015లో వన్డే మ్యాచ్ ఆడాడు. ఐపీఎల్‌లో మోహిత్ శర్మ చెన్నై సూపర్ కింగ్స్ (2013-2015, 2019), పంజాబ్ కింగ్స్ (2016-2018), ఢిల్లీ క్యాపిటల్స్ (2020), గుజరాత్ టైటాన్స్ (2023-2024) తరఫున ఆడాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఐపీఎల్‌లో మొత్తం 120 మ్యాచ్‌లు ఆడిన మోహిత్.. 134 వికెట్లు పడగొట్టాడు.

# టీమిండియా టీ20 జెర్సీ ఆవిష్కరణ

అప్‌కమింగ్ ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా ధరించే జెర్సీని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఆవిష్కరించాడు. బుధవారం సౌతాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డే విరామ సమయంలో ఈ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితుడైన రోహిత్.. ముఖ్య అతిథిగా హాజరై భారత జెర్సీని ఆవిష్కరించాడు. రోహిత్ శర్మతో పాటు టీమిండియా టీ20 ప్లేయర్ తిలక్ వర్మ కూడా ఈ కార్యక్రమంలో భాగమయ్యాడు. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియాతో పాటు టీమిండియా జెర్సీ స్పాన్సర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటింగ్ ముగియగానే భారీ సైజ్ టీ20 ప్రపంచకప్ జెర్సీని మైదానంలో ప్రదర్శించారు. అనంతరం తిలక్ వర్మతో కలిసి రోహిత్ శర్మ ఈ జెర్సీలను బ్రాడ్‌కాస్టర్స్‌తో పాటు మీడియాకు చూపించాడు. నీలిరంగులో ఉన్న ఈ జెర్సీ.. రెండు వైపులా వైబ్రెంట్ ఆరెంజ్ ప్యానెల్స్ ఉన్నాయి. జెర్సీపై వర్టికల్ బ్లూ స్ట్రైప్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా రోహిత్ శర్మ మాట్లాడుతూ.. టీమిండియా రెండో టీ20 ప్రపంచకప్ గెలుచుకునేందుకు 15 ఏళ్ల నిరీక్షించాల్సి వచ్చిందని చెప్పాడు.'ఇది సుదీర్ఘ ప్రయాణం. మేం 2007లో మా తొలి ప్రపంచకప్‌ను గెలిచాం. ఆ తర్వాత మరో ప్రపంచకప్ గెలవడానికి 15 ఏళ్ల కంటే ఎక్కువ కాలం వేచి ఉండాల్సి వచ్చింది. ఎన్నో ఒడిదుడుకులతో ఈ ప్రయాణం సాగింది. కానీ మళ్లీ ట్రోఫీని ఎత్తడం గొప్ప అనుభూతిని ఇచ్చింది. ఇప్పుడు భారత్‌లో ప్రపంచకప్ జరుగుతుండటం ఉత్సాహపరిచే విషయం. భారత జట్టుకు నా మద్దతు శుభాకాంక్షలు ఎప్పుడూ ఉంటాయి. జట్టులోని ప్రతీ ఒక్కరు విజయం కోసం కృషి చేస్తారని భావిస్తున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

## శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,

శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో



ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అఠ. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# టిటిడి ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ

## 320 గ్రాముల బంగారం,రూ.10 లక్షల నగదు దోపిడీ

## సిసి పుటేజ్ ఆధారంగా రంగంలోకి దిగిన పోలీసులు

తిరుపతి,

తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఉద్యోగి ఇంటిలో భారీ చోరీ జరిగింది. దాదాపు 320 గ్రాముల బంగారంతోపాటు రూ.10 లక్షల నగదును దొంగలు అపహరించారు. దీంతో బాధితుడు తిరుపతి గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఐ చిన్న గోవిందు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. తిరుమల గ్రామీణ ప్రాంతం పెరుమూలపల్లి పంచాయతీ పరిధిలో మురళీ మోహన్ నివాసిస్తున్నారు. ఆయన తిరుచానూరు టీటీడీ కార్యాలయంలో దఫేదారుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆయన కుమార్తెకు వివాహం నిశ్చయమైంది. వివాహ ఏర్పాట్ల కోసం బుధవారం మురళీ మోహన్ భార్య, కుమార్తె బెంగుళూరు వెళ్లారు. ఇంటికి తాళం వేసి మురళి మోహన్ తిరుచానూరు లోని టీటీడీ కార్యాలయానికి వెళ్లారు. గురువారం ఉదయం మురళీ మోహన్ భార్య, కుమార్తె ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటి తలుపు తాళం పగిలి ఉండడంతోపాటు.. తలుపులు సైతం తీసి ఉన్నాయి. దాంతో మురళి మోహన్‌కు అతడి భార్య, కుమార్తె సమాచారం అందించారు. ఆయన వెంటనే తిరుపతి గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మురళి మోహన్ నివాస పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# ఫైబర్ నెట్ కేసులో ప్రొటెస్ట్ పిటిషన్ తిరస్కరణ

అమరావతి,

ఏపీ ఫైబర్‌నెట్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో భాగంగా దాఖలైన గౌతమ్ రెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్ ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఈ కేసుపై తాజాగా విచారణ జరిపింది ఏసీబీ న్యాయస్థానం. ఇప్పటికే నెట్ కేసును సీఐడీ క్లోజ్ చేసిందని పేర్కొంటూ.. ప్రొటెస్ట్ పిటిషన్‌ను రిజెక్ట్ చేసింది.

# హెచ్-1 వీసా ఇంటర్వ్యూల వాయిదాతో గందరగోళం

## ఇండియాకు వెళ్లొద్దని లాయర్ల సూచన

వాషింగ్టన

భారత్‌లో డిసెంబర్‌లో జరగాల్సిన వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాదికి అమెరికా వాయిదా వేసిన క్రమంలో ఎవ్వరు కూడా ఇప్పుడు ఇండియాకు వెళ్లవద్దని సూచిస్తున్నారు. ఏడాది ఏప్రిల్, మే నెలల్లో ఇంటర్వ్యూలు ఉండొచ్చంటూ ఇటీవల అకస్మాత్తుగా లబ్దిదారులకు సందేశాలు పంపించింది. దీంతో, ఒక్కసారిగా కలకలం రేగింది. లబ్దిదారుల సోషల్ మీడియా అకౌంట్స్ పరిశీలన నిబంధనలు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. దీంతో, అమెరికాలోని హెచ్-1బీ వీసాదారులకు అక్కడి ఇమిగ్రేషన్ లాయర్లు కీలక సూచనలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు వెళ్లడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు హెచ్-1బీ వీసా కాలపరిమితి ఇంకా ముగియని వారు మాత్రమే తమ సొంత దేశాలకు వెళ్లి రావొచ్చని ఇమిగ్రేషన్ లాయర్స్ చెబుతున్నారు. హెచ్-1బీ వీసాదారులు తిరిగి అమెరికా వెళ్లాలంటే తమ సొంత దేశాల్లోని యూఎస్ కాన్సులార్ కార్యాలయాల ఆమోదముద్ర తప్పనిసరి. కాబట్టి ఇంటర్వ్యూలు వాయిదా పడిన ప్రస్తుత పరిస్థితుల్లో హెచ్-1బీ హోల్డర్స్ తమ సొంత దేశాల్లోనే ఉండిపోవాల్సి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. చివరకు అమెరికా జాబ్‌లో పోగొట్టుకునే అవకాశం ఉందని కూడా అన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి సందర్శకులు

## రెండోరోజున పెద్దఎత్తున తరలిరాక

హైదరాబాద్,

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను గురువారం కూడా పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థులు సందర్శించారు. ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు 'డిస్కవర్ తెలంగాణ: కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్స్ట్ జెన్ టూరిజం' అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ







కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ సదస్సులో డా. మామిడి హరి కృష్ణ, బిరద్ రాజారామ్, పి. పద్మావతి, గోపీ బైల్లుప్పాల లు పాల్గొని మాట్లాడారు. అనంతరం, తెలంగాణ రైజింగ్- ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్, కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

# మంత్రిగారి సమక్షంలో భారీ చేరికలు..

## కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకోవడమే మాజీ మంత్రి హరీష్ రావు విజన్..

## కష్టాల్లో తన వెంట,పార్టీ వెంట ఉన్న కార్యకర్తలను మర్చిపోయే వ్యక్తిని కాదు.. మంత్రి అడ్లూరి:

హైదరాబాద్: డిసెంబర్ 11,( అక్షర కలం న్యూస్):



ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మొగిలి శేఖర్ గారు,మాజీ జెడ్ పి టి సి సౌళ్ళ భీమన్న ,జైన సహకార సంఘ చైర్మన్ సౌళ్ళ నరేష్ ,ఉత్తమ రైతు ఆత్మ ప్రెసిడెంట్ గడ్డం సత్యనారాయణ గౌడ్ , మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు పలువురు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి మంత్రిగారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..అనంతరం మంత్రిగారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సాధారణంగా స్వాగతం పలుకుతున్నామని,ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా,విప్గా రాష్ట్ర మంత్రిగా మీ ముందు కొనసాగడం జరుగుతుందని,2009 నుండి ఇప్పటి వరకు అనేక కష్టాలు ఎదురైన ప్రజలను నమ్ముకొని వారి కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ ఉండటం జరిగిందని,కష్టాల్లో తన వెంట పార్టీ వెంట ఉన్న కార్యకర్తలను మర్చిపోయే వ్యక్తిని కాదని, పార్టీ కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందు ఉన్న కార్యకర్తలకు కాపాడుకుంటామని,రోల్లవాగు ప్రాజెక్టును పూర్తి చేస్తామని,రానున్న పుష్కరాలు కూడా అందరి సలహాలు,సూచనలు తీసుకొని ముందుకు వెళ్తామని,గోదావరి పుష్కరాల విషయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కూడా మాట్లాడటం జరిగిందనీ వారితో కూడా ఈ ప్రాంతానికి నిధుల కేటాయింపులో ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని కోరడం జరిగిందనీ, దానికి ముఖ్యమంత్రి గారు స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని,గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారిని కలవడానికి కూడా కనీసం మంత్రులకు అపాయింట్మెంట్ దొరికేది కాదనీ, కానీ ఇందిరమ్మ రాజ్యంలో నేను స్వయంగా ముఖ్యమంత్రి గారితో మంత్రిగ ఉన్నప్పుడే కాకుండా విప్ హోదాలో కూడా వారి పక్కన కూర్చుని వారితో మాట్లాడే అవకాశం మాకు ఉందనీ,ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ పేదలకు సంబంధించిన సంక్షేమ పథకాలను అందించడం జరిగిందనీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ పైన బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు ఒక విజన్ లేని సమ్మిట్ అని ఆరోపణలు చేయడం జరిగిందని,కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకోవడమే వారికి తెలిసిన విజన్ అని,పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటామని,జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో మన పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించే విధంగా కష్టపడాలని తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# ఎప్పటికీ గుర్తుండిపోయే స్కూల్‌లైఫ్

పులివెందుల మహేశ్ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన విభిన్న కథాచిత్రం 'స్కూల్ లైఫ్'. గంగాభవాని నిర్మాత. ఈ నెల 14న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని శనివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి ఈ సినిమా తీశామని, కథే ఈ చిత్రానికి హీరో అని, ఈ సినిమా టికెట్ కేవలం వంద రూపాయలు మాత్రమే ఉంటుందని దర్శకుడు, హీరో పులివెందుల మహేశ్ తెలిపారు. ఈ సినిమాలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ నటుడు సుమన్ మాట్లాడుతూ 'నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. ఇందులో రైతుగా నటించాను. టైటిల్ మాదిరిగానే ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా ఇది.' అని పేర్కొన్నారు. ఇంకా కథానాయికలు షన్ను, సావిత్రి కూడా మాట్లాడారు. ఆమని, మురళీధర్‌గౌడ్ ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: జి.జి.ధర్మ, సంగీతం: షేక్ బాజీ, నిర్మాణం: నైనిషా క్రియేషన్స్.



# క్రీడా నేపథ్యంలో కామెడీ

సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా రూపొందుతున్న క్రికెట్ నేపథ్యంలో సాగే కామెడీ ఎంటర్‌టైనం . మొగుళ్ల చంద్రశేఖర్ నిర్మిస్తున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. అనుకున్నదానికంటే సినిమా బాగా వచ్చిందని, అందరూ మెచ్చే సినిమాగా నిలుస్తుందని త్వరలోనే టీజర్, పాటలు.. ఇలా అన్ని అప్‌డేట్స్‌తో ముందుకు రానున్నామని నిర్మాత మొగుళ్ల చంద్రశేఖర్ తెలిపారు. మొట్ట రాజేంద్రన్, స్వరదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, ఆనందరామరాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: జైశ్నవ్ ప్రొడక్షన్స్, మహాతేజ క్రియేషన్స్.



# శంబాల మాయా ప్రపంచం

ఆది సాయికుమార్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ 'శంబాల' : ఎ మిస్టికల్ వరల్డ్'. యుగంధర్ ముని దర్శకుడు. రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్‌రెడ్డి నిర్మాతలు. డిసెంబర్ 25న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. అగ్రహీరో ప్రభాస్ ఈ ట్రైలర్‌ని ఆవిష్కరించి, చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'కొన్ని వేల సంవత్సరాల క్రితం పరమశివుడికీ, అసురుడికీ మధ్య జరిగిన ఓ భీకరయుద్ధం ఈ కథకి మూలం' అంటూ సాయికుమార్ గంభీరంగా చెప్పిన వాయిస్ ఓవర్‌తో ఈ ట్రైలర్ మొదలైంది. విజ్ఞాన శాస్త్రం, సనాతనధర్మం.. ఈ రెంటిలో ఏది ప్రామాణికం? అనే ప్రశ్నకు సమాధానంగా ట్రైలర్ సాగింది. విజువల్స్, బీజీఎం, యాక్షన్ సీక్వెన్స్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసేలా ఉన్నాయి. ఇతరపాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: ప్రవీణ్ కె.బంగారి, సంగీతం: శ్రీచరణ్ పాకాల.



# వసుదేవ సుతం దేవం

మాస్టర్ మహేంద్రన్ హీరోగా రూపొందుతున్న విభిన్న కథాచిత్రం 'వసుదేవసుతం'. వైకుంఠ్ బోను దర్శకుడు. ధనలక్ష్మి బాదర్ల నిర్మాత. నిర్మాణం తుది దశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదలకానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా టైటిల్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. హీరో ఆకాష్ జగన్నాథ్ ఈ పాటను ఆవిష్కరించి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'వసుదేవసుతం దేవం..' అంటూ సాగిన ఈ పాటను చైతన్య ప్రసాద్ రాయగా, మణిశర్మ స్వరపరిచారు. పవన్, శృతిక ఆలపించారు. పల్లె వాతావరణంలో దేవాలయ నేపథ్యంలో ఈ పాట చిత్రీకరించారు. ఈ పాటలో హీరోహీరోయిన్లు చూడముచ్చటగా ఉంటారని, మనసుల్ని కట్టిపడేసేలా కలర్‌ఫుల్‌గా ఈ పాటను చిత్రీకరించామని మేకర్స్ తెలిపారు. రిలీజ్ డేట్ త్వరలో ప్రకటించనున్న ఈ సినిమాలో అంబికావాణి, జాన్ విజయ్, సురేశ్‌చంద్ర మీనన్, ఈశ్వరలక్ష్మి, తులసి, రాజీవ్ కనకాల, శివన్నారాయణ, దువ్వాలి మోషన్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: జిజ్జు సన్నీ, నిర్మాణం: రెయిన్‌బో సినిమాస్.





# ముచ్చటగా మూడోసారి?

జయాపజయాలతో సంబంధం లేకుండా భారీ చిత్రాల్లో ఆఫర్లను దక్కించుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నది అగ్ర కథానాయిక పూజాహెగ్డే. ప్రస్తుతం ఈ భామ తమిళంలో జననాయగన్, కాంచన-4 వంటి చిత్రాల్లో భాగమవుతున్నది. తాజా సమాచారం ప్రకారం పూజాహెగ్డే మరోమారు అల్లు అర్జున్‌తో కలిసి సందడి చేయనున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే%ా% అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో ఓ సైంటిఫిక్ ఫిక్షన్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. పునర్జన్మల నేపథ్యంలో సాగే ఫిక్షన్ చిత్రమిదని సమాచారం. దీపికా పదుకొణె కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్‌కు ప్లాన్ చేస్తున్నారట. ఇందులో పూజాహెగ్డే నర్తించనుందని తెలిసింది. డీజే, అలవైకుంఠపురములో వంటి చిత్రాల ద్వారా బన్నీ, పూజాహెగ్డే సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌గా నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో ముచ్చటగా మూడోసారి వీరిద్దరు స్క్రీన్‌షేర్ చేసుకోబోతుండటం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ విషయంలో చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## పార్టీ నుండి సస్పెండ్ చేసే నైతిక హక్కు సత్తిరెడ్డికి లేదు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి



**వలిగొండ డిసెంబర్ 11 అక్షరకలం:**

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసం,పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న,గుర్రం లక్ష్మారెడ్డితో పాటు మాజీ ఎంపీటీసీ నోముల మల్లేశంను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసే నైతిక హక్కు పాశం సత్తిరెడ్డికి లేదని,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు.గురువారం మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పంచాయతీ ఎన్నికలల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి నోముల మల్లేశం,9 వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంచాయతీ ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థుల ఎంపికలో ప్రజామోదం ఉన్న వ్యక్తిని కాదని,దేశబోయిన బాలస్వామి అనే వ్యక్తిచే నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందనగా,ఎటువంటి వార్డు సభ్యుల ప్యానల్ లేకుండా,ఒక్కనిచే నామినేషన్ వేయించాడని,అంతకు మందు కాంగ్రెస్ పార్టీ నుండి నోముల మల్లేశం సర్పంచ్ అభ్యర్థిగా, నామినేషన్ వేసి ఉన్నప్పటికి, కాంగ్రెస్ పార్టీ నుండి మరొకరిచే నామినేషన్ వేయించి,గ్రామ ప్రజలను గందరగోళంలోకి నెట్టిండని,నామినేషన్ పంచాయతీ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వద్దకు చేరిన క్రమంలో కూర్చొని మాట్లాడుకొండని, కుదరని పక్షంలో గెలిచిన అభ్యర్థికే,తన మద్దతుందని స్పష్టంగా చెప్పాడని,గుర్రం లక్ష్మారెడ్డి తెలిపారు.గత 10 సంవత్సరాలుగా మండల ప్రజలకు అందుబాటులో ఉంటు,ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలబడిన తనను, తన అచరుడు నోముల మల్లేశంను,పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం ఎవరికి లేదని,బీఆర్ఎస్ పార్టీలో ఉండి తాను స్వచ్ఛందగా చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనకు పార్టీలో సముచిత స్థానం ఇస్తానని చెప్పి,అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో 300 మంది అనుచరులతో పార్టీలో చేరామని,తనను,తన అను చరులను,పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం ఎవరికి లేదని,తన రాజకీయ పబ్బం కోసం,తన ఎదుగుదలను చూసి ఓర్వలేక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి తనను సస్పెండ్ చేయడం సహించలేనిదన్నారు. కనీసం గ్రామంలో వార్డు సభ్యునిగా పోటీ చేసి గెలువలేని,మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి పోకడ,మండలంలో కాంగ్రెస్ పార్టీకీ తీవ్ర నష్టం చేస్తుందని, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కోసం పాశం సత్తిరెడ్డిని పార్టీ నుండి బహిష్కరించాలని,విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక గ్రామంలో పోటీ చేస్తున్న వార్డు సభ్యులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ ఆపదలో... అండగా ఉంటా..-

### కోనాపూర్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మోత్కు నిర్మల మల్లేశం...



**కొల్చారం, డిసెంబర్11(అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామ బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోత్కు నిర్మల మల్లేశం మాట్లాడుతూ నన్ను ఒక్కసారి ఆశీర్వదించండి ఆపదలో మీ వెన్న అంటూ ఉంటా అని గ్రామ ప్రజలకు ఇంటింటి గడపకు తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యల వెనువెంటనే పరిష్కారం చేస్తానని నిరుపేదలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని గ్రామ అభివృద్ధికి సహకారం చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో కోనాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని నిర్మల మల్లేశం తెలిపారు. గురువారం భారీ ఎత్తున గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారం చేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ నేనున్నానంటూ మీ ఓటు కత్తెర గుర్తుకు ఓటి వేసి గెలిపించాలని నిర్మల మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కు నిర్మల మల్లేశం, తుంకులపల్లి సంతోష్ రావు, చాకలి బాగయ్య, మహంకాళి నరసింహులు, బండి రాజు, చిన్నిల్లి ఎల్లయ్య, చిన్నెల్లి రాజు, కన్నారం మొగులయ్య, మేతరి ఏసు, ఎర్ర నవనీత, బండి లక్ష్మి అంజయ్య, కన్నారం దేవకరణ రమేష్, మహంకాళి పుష్పలత శేఖయ, చాకలి కిష్టమ్మ, ఎర్ర డానియల్, సాలె వెంకటేశం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం74 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,11)**

ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించి గైర్హాజరు అయిన 74 మంది ఎన్నికల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల విధులకు జిల్లా వ్యాప్తంగా 74 మంది ఎన్నికల సిబ్బంది గైర్హాజరయ్యారని, వారికి షోకాస్ నోటీసులు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.



# పల్లె "పోరు" ప్రశాంతం

### ముగిసిన పంచాయతీ ఎన్నికల పోలింగ్

### ఒంటిగంట లోపు క్యూలైన్లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం

### ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు

### పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్..

### ఓటింగ్ సరళి పరిశీలన

### 90.53 శాతం నమోదైన పోలింగ్

### అత్యధికంగా గట్టుప్పల్, అత్యల్పంగా నార్కట్పల్లి మండలం లో పోలింగ్ నమోదు

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్గొండ జిల్లాలోని నల్గొండ, చండూరు డివిజన్ లలోని 14 మండలాలలో గురువారం నిర్వహించిన తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 296 గ్రామాల్లో సర్పంచ్, 2491 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది. ఒంటిగంట లోపు క్యూలైన్లో ఉన్నవారికి అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. 988 మంది సర్పంచ్ అభ్యర్థులు, 6268 మంది వార్డు మెంబర్ అభ్యర్థుల్లో విజేతలు ఎవరో కౌంటింగ్ తర్వాత తేలనుంది.ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు అన్ని చోట్ల బారులు తీరారు. చలిలో చంటి పిల్లలతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చారు. వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని వివిధ వాహనాలలో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఉపాధి కోసం నగరాలు, పట్టణాల్లో ఉన్న ఓటర్లు స్వస్థలాలకు చేరుకొని తమ ఓటు వేశారు. ఒక్క ఓటు కూడా గెలుపు లో కీలకం కావడంతో వివిధ పార్టీల రాజకీయ నాయకులు సుదూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను కూడా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మొత్తంగా పోలింగ్ జరిగిన గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.



**అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు.....**

జిల్లా కలెక్టర్ త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వెబ్కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని అధికారులు పర్యవేక్షించారు. పోలింగ్ ముగియడంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్లు లెక్కింపు ప్రారంభం అయ్యింది. కౌంటింగ్ తర్వాత విజేతలు ఎవరో తేలిపోనుంది. ఉపసర్పంచ్ల ఎన్నికను కూడా నిర్వహించేలా కసరత్తు చేస్తున్నారు.



**అక్కడక్కడా ఘర్షణలు...**

.పోలింగ్ సందర్భంగా పలుచోట్ల స్వల్ప ఘర్షణ వాతావరణం నెలకొంది. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాలరెడ్డి, డెయిరీ కార్పొరేషన్ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది.పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్లో కత్తులతో ఇరువర్గాల నేతలు పరస్పరం దాడులకు దిగారు. ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించారు. దీంతో గ్రామంలో భారీగా పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత చర్యలను పర్యవేక్షించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు.- జిల్లా కలెక్టర్.





మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న నల్గొండ, చండూరు డివిజన్లలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలింగ్ సరళిని, ఓటర్లు ఓటు వేసేందుకు చేసిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల పరిధిలో పరిస్థితులు, శాంతి భద్రతలు తదితర అంశాలను పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఉదయం 7 గంటలకే మాక్ పోలింగ్ తో పోలింగ్ ప్రారంభం కాగా, జిల్లా కలెక్టర్ పోలింగ్ కేంద్రానికి చేరుకునే వరకే ఓటర్లు క్యూ లైన్లలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకోవడం గమనించారు. తర్వాత జిల్లా కలెక్టర్ తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సైతం సందర్శించి అక్కడ ఏర్పాట్లను, పరిస్థితులను పరిశీలించారు. అదేవిధంగా కనగల్ మండలం జి ఎడవెల్లి, ఇస్లాంనగర్, చండూరు మండలం మండలం బంగారిగడ్డ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సైతం సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

**---- గట్టుప్పల్ మండలంలో అత్యధిక పోలింగ్....**

నల్లగొండ చండూర్ డివిజన్ల లోని 14 మండలాలకు సంబంధించి మొత్తం 90.53 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు 22 శాతంగా, 11 గంటల వరకు 56.75 శాతం, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 81.63 శాతం, ఆ తర్వాత క్యూ లైన్ లో ఉన్న వారితో కలిపి 90.53 శాతం పోలింగ్ నమోదయింది. చండూరు మండలంలో 91.67, చిట్యాల మండలంలో 91.93, గట్టుప్పల్ మండలంలో 91.78 శాతం, కనగల్ లో 910.33, కట్టంగూరు 91.04, కేతేపల్లి 89.19, మర్రిగూడ 90.60, మునుగోడు 91.23, నకిరేకల్ 89.97, నల్లగొండ 90.37, నాంపల్లి 91.16, నార్కట్పల్లి 89.18, శాలిగౌరారం 89.73, తిప్పర్తి 90.46 శాతం పోలింగ్ నమోదయింది. కాగా అత్యధికంగా గట్టుపల్ మండలంలో 91.78 శాతం, అత్యల్పంగా నార్కట్పల్లి మండలం 89.12 శాతం పోలింగ్ నమోదయింది.

**ఓటేసిన నాయకులు....**

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పంచాయతీ ఎన్నికలు మొదటి విడతలో భాగంగా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మునుగోడు మండలంలోని ఎలుగలగూడెం లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, అదేవిధంగా మునుగోడు లోనే 9వ వార్డు జిల్లా పరిషత్ హై స్కూల్ లో డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నార్కట్ పల్లి మండలం ఆవురవాణి గ్రామంలో సిపిఎం జిల్లా నాయకులు పి. నర్సిరెడ్డి, ఆవురవాణి మాజీ ఎంపిటిసి శ్రీ రామోజీ జయలక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ కాలం రవీందర్ రెడ్డి లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# ఓటు వేయండి... మీ గొంతు వినిపించండి

### న్యాయ సహాయ సామాజిక అవగాహన కేంద్రం, అడ్వకేట్ రాజలింగు మోతె

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11:**




ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత ప్రజల కోసమే నడిచే పాలన. ఈ వ్యవస్థలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు ఉండటం, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం, నాయకులను ఎన్నుకోవడం వంటి అవకాశాలు ఉంటాయి. ఈ అవకాశాలలో అత్యంత ముఖ్యమైనది ఓటు హక్కు. ప్రజాస్వామ్య బలం, ప్రజలు సచేతనంగా వినియోగించే ఓటు హక్కులోనే ఉంటుంది.ఓటు హక్కు–పౌరుడి గౌరవంఓటు హక్కు ఒక పౌరుడి గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. దేశాభివృద్ధి దిశను నిర్ణయించే శక్తి సాధారణ పౌరుడి చేతిలో ఉంటే, ఆ నిర్ణయం తీసుకునే సాధనం ఓటు. నాయకులను, ప్రభుత్వాలను మనమే ఎన్నుకుంటాం కాబట్టి, మంచి పాలన కోసం మనం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. మంచి నాయకత్వం రావాలంటే ప్రతి ఓటు విలువైనదే.ఓటు హక్కు.. ప్రజల్లో సమానత్వం స్వేచ్ఛ బాధ్యత లను పెంపొందిస్తోంది అంతేకాక, ఓటు హక్కు కేవలం ఓటు వేసేవరకు మాత్రమే కాదు. అది ప్రజల్లో సమానత్వం, స్వేచ్ఛ, బాధ్యత అనే విలువలను పెంపొందిస్తుంది. ప్రజలు రాజకీయ వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్లే ప్రజాస్వామ్యం చైతన్యవంతంగా ఉంటుంది. ఒక పౌరుడి ఓటు, అతని భావజాలం, ఆశలు, ఆశయాలు ప్రతిఫలించే శక్తిగా ఉంటుంది.ఓటు హక్కును వినియోగించకపోవడం లేదా అమ్ముకోవడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచుతుంది. ఒక ఓటు కూడా పరిస్థితులను మార్చగలదు. చరిత్ర చెబుతుంది?చిన్న సంఖ్యలో ఓట్లు కూడా ప్రభుత్వాలను ఏర్పరచగలుగుతాయి, కూలదోపగలుగుతాయి. అందువల్ల ఓటు వేసేటప్పుడు మన ప్రయోజనాలకోసం కాదు, సమాజం, రాష్ట్రం, దేశం యొక్క శ్రేయస్సు దృష్టిలో ఉంచుకోవాలి. నిజాయితీగా జాగ్రత్తగా ఓటు వేయాలి సచేతన పౌరసమాజం ఏర్పడటానికి ఓటు హక్కు వినియోగం తప్పనిసరి. ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉండాలంటే ప్రతి పౌరుడు తన ఓటును నిజాయితీగా, జాగ్రత్తగా వినియోగించడం అత్యంత ముఖ్యమైన బాధ్యత. ఓటు మనం చేసేది ఒక చిన్న పని మాత్రమే అయినా, దాని ప్రభావం దేశ భవిష్యత్తుపై ఎంతో పెద్దది.ఓటు– అత్యంత శక్తివంతమైన ఆయుధంప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి లభించే అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు. ఇది కేవలం ఒక హక్కు మాత్రమే కాదు; దేశాన్ని మార్చగలిగే శక్తి ఉన్న ప్రజాస్వామ్య పరికరం. మన అభిప్రాయాన్ని, మన ఆశయాలను, మన ఆకాంక్షలను ప్రపంచానికి తెలియజేసే మార్గం ఓటు. అందుకే ప్రతి ఒక్కరూ "ఓటు వేయండి? మీ గొంతు వినిపించండి" అనే పిలుపును గుండెల్లో దాచుకోవాలి. ఓటు వినియోగంలో ప్రజల పాత్ర కీలకం ఈరోజు సమాజంలో విద్య, ఆరోగ్యం, అభివృద్ధి, భద్రత, సంక్షేమం వంటి రంగాల్లో మార్పులు రావాలంటే ప్రజల పాత్ర కీలకం. ఓటు వేయడం ద్వారా మనం ఎంచుకునే నాయకులు, వారి విధానాలు మన భవిష్యత్తును రూపుదిద్దుతాయి. ఎంపిక మన చేతుల్లో ఉండగా, ఓటు వేయకుండా ఉండటం అంటే మన హక్కును మనమే కోల్పోవడమే. ఓటు..దేశ దిశను మార్చగలదుప్రజాస్వామ్యం బతికే విధానం, పౌరుల భాగస్వామ్యంపై ఆధారపడింది. ఎన్నికల రోజున మనం ఓటు వేయడం ద్వారా ఈ వ్యవస్థలో భాగస్వాములమవుతాం. చాలా మంది 'నాతో ఏం మారుతుంది?' అని అనుకుంటారు. కానీ చరిత్ర చెబుతోంది?కొన్ని ఓట్లు కూడా ఎన్నికల ఫలితాన్ని నిర్ణయించగలవు. దేశ దిశను మార్చగల శక్తి ప్రతి ఒక్కరి ఓటులో ఉంది.ఓటు అమ్ముకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడం. మన భవిష్యత్తును కొద్ది రూపాయలకు విక్రయించడం లాంటిది. అలాంటి చర్యలు మన సమాజాన్ని బలహీనపరుస్తాయి, అవినీతిని పెంచుతాయి. కాబట్టి ఓటు పవిత్రమైనదని గుర్తుంచుకొని మన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలి.



అక్షరకలం

# చిట్యాల మండలంలో ప్రశాంతంగా పోలింగ్

18 గ్రామాల్లో మొత్తం 91.93% పోలింగ్ శాతం నమోదు





చిట్యాల : అక్షర కలం (డిసెంబర్ 11)

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో మొదటి విడత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ మొత్తం 91.93 శాతంగా నమోదయింది. మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలకు గాను 35,735 మంది ఓటర్లు ఉండగా అందులో 32,852 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 16,392 మంది పురుష ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళ ఓటర్లు 16,460 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలంలో అత్యధికంగా ఏపూర్ గ్రామంలో 95. 75% పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా నేరడ గ్రామంలో 84.16% పోలింగ్ నమోదయింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై ఒంటిగంట వరకు కొనసాగింది. మండలంలోని వట్టిమర్తి పోలింగ్ స్టేషన్ను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ కొర్ర లక్ష్మి, జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో లు హాజరై ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

# సింగరేణి దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి-- ఏరియా జిఎం రాధాకృష్ణ





మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 11 అక్షర కలం ప్రతినిధి:

–ఈనెల డిసెంబర్ 23 న, సింగరేణి దినోత్సవ వేడుకలను మందమర్రి ఏరియా లోని సింగరేణి హైస్కూల్ మైదానంలో ఘనంగా నిర్వహించేందుకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులతో, ఉన్నత అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 23 న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ వేడుకలో అన్ని రకాల ఆహార స్టాల్స్, కంపెనీకి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి దినోత్సవ వేడుకలను ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం, జి ఎల్. ప్రసాద్, ఏరియా (ఈ అండ్ ఎం) భగవతి జ, ఎస్.కె ఏజెంట్ ఖాదిర్, డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, డీజీఎం (ఐడి) కిరణ్ కుమార్, డి వై సి ఎం ఓ ఏరియా హాస్పిటల్ మధు కుమార్, సివిల్ (ఎస్సీ) శ్రీధర్, ఎన్విరాన్ మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, మందమర్రి ఏరియా ఉన్నత అధికారులు, గని మేనేజర్లు, గనుల, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీ కృష్ణ

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11:విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ లో గురువారం జరిగిన సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీ కృష్ణ విద్యా పరిస్థితిపై



ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ విద్య హక్కు అమలు ప్రస్తుతం వెలవెలబోతున్నదని, పరిస్థితి చాలా దారుణంగా ఉందని తెలిపారు. కాగితాలపై విద్య ఉచితంగా ఉందని చెప్పినా, పెద్దపల్లి తో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్య అందుబాటులో లేదని, చిన్నారులు పాఠశాలకు చేరుకోవడానికి కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని అన్నారు. ప్రభుత్వ హాస్టల్ లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని తెలిపారు. నవోదయ, ఎకలవ్య, కేంద్రీయ విద్యాలయ, సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి నియోజకవర్గానికి నవోదయ పాఠశాలను కోరినప్పటికీ, పొరుగు నియోజకవర్గానికి చెందిన విపక్ష ఎంపీ దానిని తమ ప్రాంతానికి తరలించారని మండిపడ్డారు. ఇలాంటి పక్షపాత నిర్ణయాలు విద్యా అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. ధర్మపురి ప్రాంతానికి నావోదయ పాఠశాలను తక్షణం ఆమోదించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అభివృద్ధికి ఒక ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఒక కేంద్రియ విద్యాలయ్, ఒక సైనిక్ స్కూల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యే సమానతకు దారి అంబేద్కర్ ఉదాహరణ అని అన్నారు. విద్య దేశంలో అతిపెద్ద సమానతను తీసుకొచ్చే శక్తి, విద్యతోనే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం మారిందని, అదే అవకాశం పెద్దపల్లి లోని ప్రతి ఎస్సీ, ఎస్టీ పిల్లలకు దక్కాలని అన్నారు. తమ ప్రాంతంలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం తక్షణమే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# మీ ఇంటి మహాలక్ష్మికి మా ఇంటి చిరుకానుక....

- ఆడపిల్ల పుడితే 5,116 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేస్తా...
- చిన్న ఘనాపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి...

కొల్చారం, డిసెంబర్11(అక్షర కలం):-

గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆశయంతో వస్తున్న... ఏదో సంపాదించుకోవాలని ఆశతో రావడం లేదు... ఓటు వేసి ఆశీర్వదించండి అంటూ చిన్నగన్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చందాపురం మధుసూదన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నగంపూర్



గ్రామంలోని తండాలో గురువారం మాజీ ఎంపీపీ చందాపురం సావిత్రి రెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి సహకారంతో గ్రామాన్ని సమగ్రాభివృద్ధి చేస్తానన్నారు. ఆయన వెంట బానవత్ సుజాత,గడిల ప్రభాకర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుబోయిన అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దారా ప్రకాష్, నాగం రమేష్, వడ్ల లక్ష్మిపతి, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్టి మల్లేశం, నాయికోటి రమేష్, అంకమ్మ నర్సింలు, కమ్మరి నవీన్, పుల్లబోయిన నాగేష్, మోర శేఖర్ , నేత సందీప్ మాల్తూ%శీ% అశోక్, జింకి వినీత్, పాషా, వెంకటాపురం సిద్ధిరాములు, దండు దుర్గేష్, మోర సుధాకర్, రంగన్నగారి శ్రీనివాస్ రెడ్డి,దేశబత్తిని నారాయణ, దార ప్రసాద్, రామావత్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి చేసేవారిని ఆదరించండి, కాకర్ల రేవతిని గెలిపించండి:మధుబాబు

గంగారం మేనిఫెస్టో విడుదల చేసిన మధుబాబు...

గెలిచిన రోజే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కి శ్రీకారం

అక్షర కలం/ సత్తుపల్లి

స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గంగారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి కాకర్ల రేవతి గెలుపు గ్రామ అభివృద్ధికి మలుపుగామారుతుంది అనటానికి నిదర్శనంగా ఆ గ్రామ అభివృద్ధిప్రదాత,శ్రీమంతుడు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ,దాసరివెంకటరామిరెడ్డి (చిట్టినాయన)తనయుడుమధుమోహన్ రెడ్డి(మధుబాబు)గంగారం గ్రామాన్నిఒకమోడరన్ న్ పంచాయతీగా తీర్చిదిద్దటానికి గురువారం మేనిఫెస్టో విడుదల చేశారు. ముందుగా సర్పంచ్అభ్యర్థి తో రింగ్ సెంటర్లో గల ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించినఅభ్యర్థినిగెలిపించినట్లైతే గంగారం గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ఎలక్షన్ జరిగి గెలుపొంది, ప్రమాణస్వీకారం చేసిన రోజే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం శంకుస్థాపన చేస్తానని, గెలిచిన వారం రోజుల్లోనే గ్రామం మొత్తం డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, గ్రామ వ్యాప్తంగా ఉన్న మంచినీటి సమస్యను 30 రోజుల్లోపూర్తిపరిష్కారం చూపుతానని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తానని, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు ఏర్పాటు చేసి,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని, 90 రోజుల్లో గ్రామంలో అన్ని వీధులలో సిసి రోడ్లు నిర్మాణ ప్రక్రియను పూర్తి చేస్తానని, గ్రామాన్ని శుభ్రపరచటానికి ఎలక్ట్రికల్ మిషనరీ ఏర్పాటు చేపిస్తానని, గ్రామంలో అవసరమైన చోట్ల దేవాలయాలు,చర్చిలు, మసీదులు,నిర్మాణం చేస్తానని, ప్రజల అవసరాల మేరకు 600 మంది కూర్చునే విధంగా కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేపిస్తానని, గంగారం బంగ్లా ఆవరణలో పార్కు ఆధునీకరణ,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకునిరుద్యోగులకు లైబ్రరీ ఏర్పాటు, ప్రజలకు





ఉపయోగపడే విధంగా గంగారం ఉన్నత పాఠశాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,పెన్షన్లు,గ్రామంలో ప్రతి కూడలిలో సెంట్రల్ లైటింగ్, గంగారం చెరువు ఆధునీకరణ పనులు, స్నానాల ఘాట్, ఉన్నత పాఠశాలలో వాకింగ్ ట్రాక్, ప్రతి కాలనీలో ప్రజలకు ఉపయోగమైన ఒపెన్ జిమ్, ప్రతిరోజు మీ ఇంటికి వచ్చి చెత్త తీసుకెళ్లడానికి 2 ట్రాక్టర్లు ఏర్పాటు చేపిస్తామని, గంగారం గ్రామం గ్రామపంచాయతీ ఉత్తమంగా తీర్చిదిద్ది, అభివృద్ధి బాటలో నెంబర్ వన్ స్థాయిలో నిలబెడతానని మేనిఫెస్టో రిలీజ్ చేశారు. అభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, అధిష్టానం గ్రామ పెద్దలు నిలబెట్టిన కాకర్ల రేవతిని అత్యధిక మెజారిటీతో కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆమెను గెలిపిస్తే గంగారం అభివృద్ధికి ఇబ్బంది ఉండదని తెలియజేశారు. ఇప్పటికే గ్రామంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ ఏ ఇబ్బంది వచ్చినా మధు బాబు ఉన్నాడనే స్ఫూర్తిని ప్రజలలో నింపుతున్నానని, ప్రజలు అవసరాలకు ప్రజలు మంచికి ఏమి చేయటానికైనా వెనకంజ వేయనని, ప్రజల కోసం మా తరాల నుండి సేవలు చేస్తున్నామని మన గంగారం గ్రామం కోసం కాకర్ల రేవతి గెలిపించాలని ఆయన ప్రజలకు విన్నవించారు. ఇలాంటి మ్యానిఫెస్టో రిలీజ్ చూసిన గ్రామంలో ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురవుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధికి ఇంతగా ముందుకు వస్తుంటే ఎవరు మాత్రం ఓటు వేయకుండా ఉంటారు అనేది పలువురు చర్చించుకుంటున్నారు. ఎవరి కోరుకున్న గ్రామాభివృద్ధి నిరుపేదల కోసం కోరుకుంటారు అనే ధోరణిలో గంగారం గ్రామపంచాయతీ అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవబోతోంది అనటానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశవరావు,యామాల ముత్యాలరావు,కావేటి అప్పారావు,బండారు మారే శ్వరరావు, బత్తుల నారాయణ,చెమట వెంకటేశ్వరరావు,ఎస్ కే సుభాని,కోటమర్తి జవహర్లాల్,కోటమర్తి రమేష్, జల్లిపల్లి వాసుదేవరావు, కాలసాని, బెజవాడ మనోజ్, నాగేశ్వరరావు,చిన్ని, వెంకటేశ్వరరావు,ఊకే చలమారావు,కోటా శీను, భారీ ఎత్తున గ్రామస్తులు, మహిళలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆశీర్వదిస్తే గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా....- చిన్నగనాపూర్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూలబోయిన మల్లేష్ ...

కొల్చారం, డిసెంబర్11(అక్షర కలం):-

బాలు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పులెబోయిన మల్లేశం ను గెలిపిస్తే ముందుండి, ఏ ఆపద వచ్చినా దగ్గరుండి ఆదుకుంటామని సూరయ్య గారి నరేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం చిన్నగన్పూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పులెబోయిన మల్లేశంకు మద్దతుగా సొసైటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, ఏడుపాయల మాజీ డైరెక్టర్ బాగా రెడ్డి, ఉద్యమ నాయకులు సోమ నరసింహులు తో పాటు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కమ్మర్ మల్లేశం తో కలిసి ఇంటింటికి తిరుగుతూ బాలు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి పులబోయిన మల్లేశం మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు సొంతం మేనిఫెస్టో అమలుపరిచి అభివృద్ధి చేస్తానన్నారు. ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన 12 మంది వార్డు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు సస్పెండ్..!

వలిగొండ డిసెంబర్ 11 అక్షరకలం:

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డి, నోముల మల్లేష్ యాదవ్ లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మీడియ సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరిచిన దేశబోయిన బాలస్వామిని, సర్పంచ్



అభ్యర్థిగా ప్రకటిస్తూ నామినేషన్ దాఖలు చేశారు. కానీ వారికి వ్యతిరేకంగా గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్ ను వ్యతిరేకంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబెడుతూ బాలస్వామికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించినందున,కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు పేర్కొంటూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు,ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దేశబోయిన బాలస్వామి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ఈరోజు నుండి గుర్రం లక్ష్మారెడ్డికి,నోముల మల్లేష్ యాదవ్ కు,కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు.అలాగే మండల పరిధిలో పార్టీ ఆదేశానుసారం నిలబెట్టిన అభ్యర్థులకు మాత్రమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలే పని చేయాలని పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడిన ఏ ఒక్కరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని,హెచ్చరించారు.

# జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11:**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని







జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని దొనబండ, సబ్బెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెద్దంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను మండల తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 80.04 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 :**





జిల్లాలోని రాయపోల్ మండలం మంతూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అనాజిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోనీ 7 మండలాల్లో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఓటింగ్ సరళి ప్రశాంత వాతావరణంలో కోనసాగుతుందన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటర్లు క్యూ లైన్ లలో ఉంటే వారికి మాత్రమే అనుమతించాలని కొత్త వారిని అనుమతి నిరాకరించాలని అధికారులకు తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తరవాత బ్యాలెట్ బాక్స్ కి లాక్ వేసి సీల్ వెయ్యాలని,




లంచ్ చేసాక రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని కౌంటింగ్ సెంటర్ లో ఏజెంట్లు, పోలింగ్ సిబ్బంది ఎవ్వరికి కూడా ఫోన్ అనుమతి లేదని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియలో పై అధికారుల అనుమతి తర్వాతనే పలితాలు విడుదల చెయ్యాలని సిబ్బందికి తెలిపారు.

## ఇబ్రహీంపట్నం గ్రామ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్,11)**

మరికల్ మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాధిక సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో సర్పంచ్ రాధిక సుదర్శన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రతి వార్డులో ఉంగరం గుర్తుకే తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ఉన్న మహిళలను వాడు ప్రజలను ఆమె కోరారు. ఇబ్రహీంపట్నం గ్రామంలో నిరుపేదలకు గృహాలు సిసి రోడ్లు పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో ఉంగరం గుర్తుకే తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ , రవి పర్వతాలు, డి. శ్రీనివాసులు, పాపిరెడ్డి, చిన్న వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, రాములు పాల్గొన్నారు.

## బస్తీ దవఖానాలో మెరుగైన సేవలందించాలి.... డి ఎం అండ్ హెచ్ ఓ పుట్ల శ్రీనివాస్..

**అక్షర కలం నాగార్జునసాగర్‌ః**

నాగార్జునసాగర్, డిసెంబర్,11: నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని బస్తీ దవఖానాలో ఆస్పత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం నాడు నాగార్జునసాగర్ లోని పైలాన్ కాలనీలో ఉన్న బస్తీ దవఖానను ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి, జిల్లా టి బి నివారణ అధికారి కళ్యాణ్ చక్రవర్తిలతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను, మెడిసిన్ స్టాక్ రికార్డును, రోగులకు ఇస్తున్న మందులను పరిశీలించారు. ఎన్ సి డి మరియు ఏ ఎన్ సిల నమోదు ప్రక్రియను, వ్యాక్సినేషన్ మొదలగు



వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవఖాన పరిధిలో జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలను వారి పొందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు. బస్తీ దవాఖాన కొచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి డాక్టర్ హరికృష్ణను ఆదేశించారు. బస్తీ దవఖాన నర్సింగ్ సిబ్బంది ఝాన్సీ, వెంకన్న తదితరులు ఉన్నారు.

## ధర్మారం మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్:





**హైదరాబాద్: డిసెంబర్ 11, ( అక్షర కలం న్యూస్):**

ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి, దొంగతుర్తి, ఖానంపెల్లి,తంగళ్ళపెల్లి,నరసింహుల పల్లె గ్రామాల్లో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని మంత్రిగారు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టు మంత్రి గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతులకు రైతుబంధు %-% రైతు భీమా పథకాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ది పొందుతోందని తెలిపారు.ధర్మారం మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపేందుకు కట్టుబడి ఉన్నామని, అందుకోసం అధికార పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామస్తులను కోరారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరుసస్పెండ్..!

**వలిగొండ డిసెంబర్ 11 అక్షరకలం:**

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డి, నోముల మల్లేష్ యాదవ్ లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మీడియ సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరిచిన దేశబోయిన బాలస్వామిని, సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటిస్తూ నామినేషన్ దాఖలు చేశారు. కానీ వారికి వ్యతిరేకంగా గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్ ను వ్యతిరేకంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబెడుతూ బాలస్వామికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించినందున,కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు పేర్కొంటూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు,ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దేశబోయిన బాలస్వామి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ఈరోజు నుండి గుర్రం లక్ష్మారెడ్డికి,నోముల మల్లేష్ యాదవ్ కు,కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు.అలాగే మండల పరిధిలో పార్టీ ఆదేశానుసారం నిలబెట్టిన అభ్యర్థులకు మాత్రమే



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలే పని చేయాలని పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడిన ఏ ఒక్కరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని,హెచ్చరించారు.

## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



వలిగొండ డిసెంబర్ 11 అక్షరకలం:తనపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని,భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలిగొండ జనరల్ టికెట్ నా సోదరునికే ఇచ్చారని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు.గత 40 సంవత్సరాలుగా వలిగొండ గ్రామ అభివృద్ధికి పేద ప్రజల అభ్యున్నతికి కుంభం రమణారెడ్డి,ఎన్నో సేవలు చేశారని,చేసిన గొప్ప కుటుంబం రమణారెడ్డిదని ఆయన కుమారునిగా కుంభం వెంకట పాపిరెడ్డికి టికెట్టు ఇవ్వడం సమంజసమని,గ్రామ పెద్దల అందరి అభిప్రాయంతోనే,ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.మండల పరిధిలో టేకుల సోమవారం గ్రామంలో జనరల్ స్థానంలో అక్కడ పోటీ చేసేందుకు ఎంతోమంది ఉన్న, అక్కడ ఒక దళిత కుటుంబానికి టికెట్ ఇచ్చి పోటీకి నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అయితే,వారిపై రెడ్డి సామాజిక వర్గానికి టికెట్ కేటాయించి,దళితులని అణగదొక్కే ప్రయత్నం బిఆర్ఎస్ పైళ్ల శేఖర్ రెడ్డి చేశారని విమర్శించారు.గ్రామంలోని యువత,మేధావులు,విద ్యావంతులు,మహి ళలు,ప్రతి ఒక్కరు ఆలోచించి ఎన్నో రకాలుగా వలిగొండ అభివృద్ధికి పాటుపడిన రమణారెడ్డి తనయుడు కుంభం వెంకట్ పాపిరెడ్డి ఉంగరం గుర్తుకు అత్యధిక మెజార్టీ ఇచ్చినట్లయితే వలిగొండను మరింత అభివృద్ధి చేసేందుకు నాకు మరింత బాధ్యత పెరుగుతుందని,ఆయన అన్నారు.

## ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 11**
**అక్షర కలం ప్రతినిధి:-**



మందమర్రి ఏరియా లోని స్థానిక సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో డిసెంబర్ 3వ తేదీన జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా మనోవికాస్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించినారు. ఆటల పోటీలలో గెలుపొందిన మనోవికా స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మందమర్రి ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ గురువారం విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని దివ్యాంగ పిల్లలతో ఇక్కడ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఓపికతో ఎంతో శ్రమకు ఓర్చి ఇలాంటి పిల్లలకు చదువు చెప్పడం, కొన్ని పనులలో నేర్పరులనుగా చేయడం, ఇక్కడ వారికి శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు,



ఆయాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. దివ్యాంగులు చాలా శక్తివంతమైన వారని వారిలో ఏదో తెలియని శక్తి దాగి ఉంటుందని దానిని వెలికి తీసి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. మనోవికాస్ స్కూల్ పిల్లలకు మన సింగరేణి ఉద్యోగులు కూడా సహకరిస్తున్నరని, ఇంకా ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడుతున్న అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. మనో వికాస్ స్కూల్ కు ఎలాంటి అవసరతలు ఉన్న తీర్చాలని దానికి సంబంధించిన అధికారులకు తెలియజేశారు. అనంతరం ఆటల పోటీల లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం మనోవికాస్ విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి. వి. రమణ, డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, సీనియర్ పిఓ శంకర్, టి. సురేఖ, (మనోవికాస్ స్పెషల్ స్కూల్ మందమర్రి ఇంచార్జ్), టి. రాజలింగు,(పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మందమర్రి), తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు

కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు పక్రియ... గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

– పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




జిల్లాలో జరుగుతున్న తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు. ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే 6వేల మందికి పైగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# ముస్తఫానగర్ యూ.పి.హెచ్.సి. ని సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ. డి. డాక్టర్ రామారావు





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలో ముస్తఫానగర్ లోని యూ.పి.హెచ్.సి. ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది విధుల్ని, అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డా. రమేష్ తో కలిసి ఏ.ఎన్.ఎం, ఆశ కార్యకర్తలకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఏ.ఎన్.సి. కేసులు, డ్రగ్ స్టోర్ మానేజ్మెంట్ , లాబోరేటరీ సేవలు , ఇమ్యూనైజేషన్ ఆక్టివిటీస్ , ఎన్.సీ.డీ. స్క్రీనింగ్,ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రికార్డ్స్ , బయో – మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ను ప్రత్యేకంగా పరిశీలించారు. అన్ని విభాగాల రికార్డుల నిర్వహణ, సేవల నాణ్యత, ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి సమగ్రంగా తెలుసుకుని, మరింత మెరుగ్గా పనిచేయడానికి అవసరమైన సూచనలు అందించారు.

# గుమ్మడి కృష్ణవేణి బిఆర్ఎస్ గెలుపు

తాళ్ల గొమ్మూరు లో బిఆర్ఎస్ ఘనవిజయం

అందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి

**అక్షర లం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 11 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తాళ్ల గోమ్మూరు గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ కైవాసం చేసుకుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదటి విడత ఎన్నికల్లో 393 మెజార్టీతో ప్రత్యర్థులపై ఘనవిజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి. ఈ సందర్భంగా సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించిన నా గ్రామ పంచాయతీ ప్రజలందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి. బిఆర్ఎస్ పార్టీ ఆనాడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నన్ను గెలిపించాయని తాళ్ల గొమ్మూరు గ్రామపంచాయతీలో నేను చేసిన కార్యక్రమాలే నా విజయానికి కారణమయ్యాయని వారన్నారు. సర్పంచిగా నాకు బిఆర్ఎస్ పార్టీ నుండి అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి. బూర్గంపాడు నాయకులకు పంచాయతీ నాయకులకు పెద్దలకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన కృష్ణవేణి. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన పోలీస్ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి.



# తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం తాగునీటి కుళాయిలు

## జల్ జీవన్ మిషన్ పురోగతి పై ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి లోక్ సభలో కోరిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చిన జల్ శక్తి మంత్రి

## పంటల కోత అనంతరం నష్టాల వివరాలు, నివారణకు కేంద్రం ఎలాంటి చర్యలు చేపట్టిందని ప్రశ్నించిన రామసహాయం



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణ గ్రామీణ తాగునీటి సదుపాయాల పురోగతిపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి వి. సోమన్న గురువారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. జల్ జీవన్ మిషన్ (జేజేఎం) ఐఎంఐఎస్ బోర్డు ఆధారంగా తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్లు అందించామని, 100 శాతం ప్రక్రియ పూర్తయిందని కేంద్ర మంత్రి తెలిపారు. అలాగే అధిక ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాల్లో 2019 నాటికే మిషన్ భగీరథ ద్వారానే పూర్తయినట్లు స్పష్టం చేశారు.

**పంటల కోత అనంతర నష్టాల తీవ్రత గణాంకాలు ఇలా..**

వ్యవసాయ, ఉద్యాన పంటల కోత అనంతరం నష్టాల వివరాలు, వాటి తగ్గింపుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలపై ఎంపీ రఘురాం అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్ నీత్ సింగ్ బిట్టూ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ధాన్యం 12.49శాతం, పప్పు దినుసులు 7.76 శాతం, కూరగాయలు 11శాతం, పండ్లు 15.88శాతంగా వృథా అవుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మిర్చి 6.6 శాతం, నిమ్మ, బత్తాయి తోటల్లో 7.73 శాతం, పత్తి 3.3 శాతం, వేరుశనగ పంట 6.67 శాతంగా నష్టపోతున్నట్లు తెలిపారు. కోత అనంతరం నష్టాలు తగ్గి, రైతుల ఆదాయం పెరిగేలా నిల్వ, రవాణా, ప్రాసెసింగ్ యూనిట్ల బలోపేతంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు తెలిపారు.

ఆహార శుద్ధి రంగాలపై దృష్టి..

2017–18 నుంచి ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన (పీఎంకే ఎస్ వై), ప్రధానమంత్రి ఎంటర్ప్రైజెస్ ఫార్మలైజేషన్ (పీఎంఎఫ్ఎంఈ ) తదితర ప్రోత్సాహకాలతో ఆహార శుద్ధి రంగాన్ని అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మెరుగైన సౌకర్యాలతో ఆహార ఉత్పత్తులను శుద్ధిచేసి, సకాలంలో రవాణా జరిగేలా చూస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి..**

పీఎంఎఫ్ఎంఈ పథకం కింద వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్ (ఓడీఓపీ)ను మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు.. ఈ ఏడాది అక్టోబర్ 31 నాటికి 3,86,686 దరఖాస్తులు బ్యాంకులకు అందాయని, రూ. 13.23వేల కోట్ల టర్మ్ లోన్లు మంజూరు చేసినట్లు వివరించారు. రైతులు, పంటల సాగుదారులకు నష్టాలు తగ్గించి, వారి ఆదాయాన్ని పెంచాలనదే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని వివరించారు.

# విజయలక్ష్మి నగర్లో సుడిగాలి ప్రచారం నిర్వహించిన చందావత్ రమేష్ బాబు.

**ఇల్లందు / అక్షర కలం.**

మిత్ర ప్రక్షాలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రమేష్ బాబు మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ లో గురువారం సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటేసి విజయలక్ష్మి నగర్ అభివృద్ధికి దోద పడాలని బలపరచాలని మద్దతు నివ్వాలని ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఉధృత ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ అనేక సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మున్సిపల్ ఎన్నికలలోను తదితర ఎన్నికలలో బలమున్నచోట అభ్యర్థులను నిలబెడుతూ వారి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 17న మూడవ దశ సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన మిత్ర పక్షాల పక్షాల అభ్యర్థిగా చందావత్ రమేష్ బాబును విజయలక్ష్మి నగర్ సర్పంచ్ గ పోటీకి నిలబెట్టారు. ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీ ఎన్నికలో బిఆర్ఎస్,బిజెపి,జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగ చాందావత్ రమేష్ బాబు గెలుపును ఆకాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ వంశీ,కూటమి నాయకులు తాంద్ర నాగరాజు, బట్టు రమేష్, అభ్యర్థిని పరిచయం చేస్తూ కత్తెర గుర్తుపై ఓటు వేయాలని వార్డు ల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు కూడ ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. తొలుత ఆంజనేయస్వామి గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సుడిగాలి ప్రచారం ప్రారంభించారు. కూటమి తరపున సర్పంచి అభ్యర్థి గా గెలిస్తే తాను చేయదగిన హామీలను ప్రజలకు వివరిస్తూ ఉద్రుత ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇషాక్,చిన్నారి, నాని, కాశీ కూమర్,పూనెం వెంకటేష్, విజయ్, రత్నకర్,శ్రీనివాస్, వసంత, కృష్ణవేణి,శ్రీను, పవన్, రాజేష్, శ్రీవెద్, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ,

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 11:**

గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పాల్వంచలోని శ్రీ విజయ నర్సింగ్ హోమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా తుకారం రాథోడ్ సూచనలు వివరించారు ఆసుపత్రిలో రోగులకు అందించే సేవల ప్రైస్ లిస్ట్ ను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి. ల్యాబ్‌లో నిర్వహించే రక్తపరీక్షల ధరల జాబితా కూడా రిసెప్షన్ వద్ద ఉంచాలి. ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల పేర్లను కూడా స్పష్టంగా ప్రదర్శించాలి. వాడే వైల్స్ మూత తొలగించిన వెంటనే, వాటిపై తేదీ మరియు సమయం తప్పనిసరిగా నమోదు చేయాలి. కాన్పులు నిర్వహించే గదులను శుభ్రంగా ఉంచి, అవసరమైన మందులను తగిన విధంగా నిల్వ చేయాలి. ఆసుపత్రి నిర్వహణలో కనుగొన్న అసమానతలు మరల పునరావృతం కాకూడదని డాక్టర్ తుకారం రాథోడ్ హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మోహన్ పాల్గొన్నారు.



# ఈ నెల 14 న రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు...జిల్లా కలెక్టర్ హైమావతి

**అక్షర కలం, సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11**

:గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ఈనెల 14 న ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్నందున ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికలు జరగనున్న అక్బర్పేట్ భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోడూర్, దుబ్బాక, మిరుదొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ , తొగుట మండలాలలోని గ్రామాలలో ఈనెల 12 న సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉన్నదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి హైమావతి గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత మండలాల పరిధిలోని గ్రామాలలో ఈనెల 12 న సాయంత్రం 5:00 గంటల తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 10 మండలాల గ్రామాల పరిధిలోగల మద్యం దుకాణాలను కూడా 12 న సాయంత్రం 5:00 గంటల నుండి 14 నాడు ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మూసివేయాలని ఆమె ఆదేశించారు.



# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మొదటి విడత పంచాయితీ ఎన్నికలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11:**



రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు– 2025 మొదటి విడతలో జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# సంగారెడ్డి లో డా.శ్యామ్ ఇ ఎన్ టీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర:





హైదరాబాద్: డిసెంబర్ 11, ( అక్షర కలం న్యూస్):

రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా కేంద్రం లో ఉన్న బైపాస్ రోడ్డు లోని రెవిన్యూ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన డా. శ్యామ్ ఇ ఎన్ టి %డ% జనరల్ హాస్పిటల్ ను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను , ఆధునికంగా ఏర్పాటు చేసిన ఏ కీప్మెంట్ ను పరిశీలించారు . ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో విద్య , వైద్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు . రాష్ట్రము లో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలందరికీ ఉచితంగా కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఆధునిక వైద్యసేవలను అందిస్తున్నామన్నారు . సంగారెడ్డి జిల్లా కేంద్రం లో అన్ని సదుపాయాలతో ప్రవేట్ రంగంలో ఇ ఎన్ టీ , అండ్ జనరల్ వైద్యసేవలను ప్రజలకు అందించేందుకు ముందుకు వచ్చిన డా. శ్యామ్ ఆసుపత్రి నిర్వాహకులకు , డాక్టర్ లకు , నర్సింగ్ సిబ్బంది కి మంత్రి అభినందనలు తెలిపారు .

# గ్రామ అభివృద్ధి చేసేవారికి గెలిపించండి : శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న మండలి చైర్మన్



చిట్యాల : అక్షర కలం,

స్థానిక పంచాయతీ ఎన్నికల సందర్భంగా గురువారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో ఓటర్లు ఆలోచించి స్థానికంగానే ఉండి ప్రజల గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి వాటిని పరిష్కరించేందుకు కృషి చేసే వ్యక్తులను ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆయనతోపాటు ఆయన సతీమణి శకుంతల సోదరుడు మాజీ నార్కట్ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, తెలంగాణ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డి ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అప్పంపల్లి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి :

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా,

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, డిసెంబర్,11)

మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్. కళ్యాణి, అనిల్ కు అవకాశాన్ని గ్రామస్తులు కల్పించాలని అప్పంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సంజన గారి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం అప్పంపల్లి గ్రామంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. అప్పంపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్. కళ్యాణి అనిల్



కుమార్ కు అవకాశం కల్పించాలని అప్పంపల్లి గ్రామస్తులను ఆయన కోరారు. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ అప్పంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధిలో ముందుండి ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు దామోదర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి ,గోటూరు మానిరెడ్డి, మోహన్ రెడ్డి, గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా "దొండపాటి"

## డీసీసీబీ చైర్మన్ గా సహకార చేయూత

## డీసీసీబీ చైర్మన్ గా "దొండపాటి వెంకటేశ్వరరావు" సేవలు..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: దేశానికే వెన్నెముక రైతులు అంటారు. అటువంటి రైతులు ఒకవైపు పెట్టుబడులు మరో వైపు ప్రకృతి వైపరీత్యాలు తో కొట్టుమిట్టాడుతుంటారు. ఇలాంటి రైతులకు అండగా నిలిచేందుకు సహకార బ్యాంకులు నెలకొల్పారు. అందుకు గాను డైరెక్టర్లు ఎన్నుకోబడి వారి ద్వారా చైర్మన్లు ఎన్నుకుంటారు. ఈ క్రమంలో ఎంతో మంది రైతులు డీసీసీబీ చైర్మన్ గా పలు మందిరిని ఎన్నుకుంటూ ఉంటారు. వారిలో డీసీసీబీ చైర్మన్ గా ఎన్నికైన వారిలో ఖమ్మం డీసీసీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తనదైన శైలిలో ముందుకు సాగుతూ రైతుల మన్ననలు పొందుతున్నారు. రైతులకు స్వల్ప



కాలిక, దీర్ఘకాలిక రుణాలు అందించేందుకు తన శైలిలో రుణాలు మంజూరు లో మార్పులు చేసి సవరిస్తూ రైతులకు అండగా నిలబడుతూ చేయూత అందిస్తున్నారు అనడంలో అతిశయోక్తి లేదనే చెప్పాలి. దీర్ఘ కాలిక రుణాల విషయంలో. మన్య ప్రాంతంలో పలు సమస్యలు ఎదురవుతున్న క్రమంలో వాటిని సవరించి రైతులు కోసం రూ. 5లక్షలు వరకు రుణాలు సులభతరం చేసి మన్యం ప్రాంతంలో సైతం గిరిజనులకు, గిరిజనేతరలకు రుణాలు మంజూరు కోసం కృషి చేస్తున్నారు.

## రైతులకు అండగా నిలుస్తున్న "దొండపాటి"

కర్షక మిత్ర, కిసాన్ మార్ట్ గేజ్, రూరల్ హౌసింగ్ స్కీమ్, పాడి రైతుల ప్రగతి తదితర పథకాలు అమలు చేసి రైతులకు అండగా నిలుస్తున్న ఖమ్మం డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సేవలు ఖమ్మం జిల్లా రైతులు పేర్కొంటున్నారు. రైతులకు అండగా ఉండే కర్షక మిత్ర రుణ పరిమితి రూ. 10లక్షల నుంచి రూ. 15లక్షలు పెంచి, కిసాన్ మార్ట్ గేజ్ రుణాలు ఎకరాకు రూ.5లక్షల చొప్పున అధికంగా రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. ఇలా ఒకటేంటి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఏది ఏమైనా రైతులు కోసం అండగా నిలుస్తూ వారి సమస్యలు పరిష్కరించేందుకు డీసీసీబీ చైర్మన్ గా దొండపాటి వెంకటేశ్వరరావు సేవలు రైతులే కాదు పేద ప్రజలు సైతం ప్రశంసిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే, గ్రామాల అభివృద్ధి

## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె. విజయ్ కుమార్ రెడ్డి.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, గ్రామంలో భారీ ర్యాలీ:

(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్,11)

వెంకటాపురం: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనె గ్రామంలో ఉన్న నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయి.





నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు .గురువారం మరికల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే. విజయ్ కుమార్ రెడ్డి మద్దతుగా గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలు వార్డులలో తిరుగుతూ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విజయ్ కుమార్ రెడ్డి కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపించాలంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకటాపూర్ గ్రామ చౌరస్తాలో కార్యకర్తలను గ్రామస్తులను ఉద్దేశించి కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు, అనేక సంక్షేమ పథకాలను మంజూరు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని కే దక్కిందని ఆయన అన్నారు. వెంకటాపూర్ గ్రామంలో గ్రామస్తులు కలిసికట్టుగా ఉంటే గ్రామానికి దేవాలయం కి సరిపడే నిధులను తన వంతు సహాయంగా మంజూరు చేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఎస్సీ ,బీసీ కమ్యూనిటీ హాల్ కోసం స్థలాలను గ్రామ సర్పంచ్ అభ్యర్థి విజయ్ కుమార్ రెడ్డి ముందుకు వచ్చి స్థలాలను ఇచ్చేందుకు హామీ ఇచ్చారు అందుకు భవనాల నిర్మాణం కోసం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నిధుల కింద మంజూరు చేయిస్తానని కుంభం శివకుమార్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో కలిసికట్టుగా ఉండి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కత్తెర గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉంగరాల వెంకట్ రెడ్డి, సూర్య మోహన్ రెడ్డి,వర్ధన్ రెడ్డి, వెంకటేష్, కృష్ణారెడ్డి , మాధవరెడ్డి రతన్ పాన్ రెడ్డి,వీరారెడ్డి, తిరుపతిరెడ్డి ,వడ్ల రవి, శ్రీనివాస్ రెడ్డి వడ్డే దేవన్న యుగేందర్ రెడ్డి ఎస్ వెంకట్ రెడ్డి ,జి .మనోహర్, శ్యాంసుందర్, వడ్ల రాజు రామ్ చందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు పార్లమెంటులో సింగరేణి సంస్థకు సంబంధించిన అత్యవసరమైన అంశాలను ప్రస్తావించారు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

దేశానికి అవసరమైన బొగ్గు ఉత్పత్తిలో (ఏస్సీసీఏల్) ప్రధాన పాత్ర పోషిస్తున్న సింగరేణి సంస్థ (ఏస్సీసీఏల్)బలోపేతానికి సంపూర్ణ సహకారం అందించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.సింగరేణి కోల్ బెల్ట్ వేలాది కుటుంబాలకు ముఖ్యమైన జీవనాధారమన్నారు.ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం జీరో అవర్ లో సింగరేణి సంస్థకు సంబంధించిన అత్యవసరమైన అంశాలను ప్రస్తావించారు.బొగ్గు ఉత్పత్తి, అనుమతులు,విస్తరణ, ఆర్థిక సుస్థిరత గురించి ఎంపీ రవిచంద్ర సవివరంగా మాట్లాడారు.వానలు,వరదల కారణంగా బొగ్గు ఉత్పత్తి,తరలింపు మందగించడంతో థర్మల్ విద్యుత్ తయారీకి అంతరాయం తలెత్తిందని చెప్పారు.తద్వారా ఉత్పత్తి ప్రణాళికకు ఇబ్బంది ఏర్పడి 2025-26 ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసుకున్న 72 మిలియన్ మెట్రిక్ టన్నులను చేరుకునే పరిస్థితి లేదని ఎంపీ రవిచంద్ర తెలిపారు.కొత్తగూడెం వీకేసీ,జవహర్ ఖని (జేకేఓసీపీ) ఓపెన్ కాస్ట్,గుండాల-ఇల్లందు ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఏస్సీసీఏల్ ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుంచి బయటపడడానికి తగు



చర్యలు తీసుకోవాల్సిందిగా, అవసరమైన సహకారం అందించాలని ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.పలు రాష్ట్రాలు బకాయి పడిన మొత్తం విడుదలవుతే సింగరేణి ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వానికి ఉన్న 49 శాతం వాటాను ఉపసంహరించుకుంటుందన్న అభిప్రాయం కార్మికులలో నెలకొందని,కోల్ ఇండియా వారితో సమానమైన ప్రోత్సాహాలు తమకు కూడా అందాలని సింగరేణి అధికారులు కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.సింగరేణి కంపెనీ భద్రత,సమర్థత, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడానికి ప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన చెప్పారు.కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల నుంచి రావలసిన అనుమతులు సత్వరమే అందాలని,అధునాతన యాంత్రీకరణ జరగాలని,భద్రత, సుస్థిరత,అత్యుత్తమ పర్యవేక్షణ ఉండాలని కార్మికులు కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అరుదైన, కఠినమైన ఖనిజాలు,బ్యాటరీ స్టోరేజ్,పెంప్డ్ హైడ్రో,విండ్ ఎనర్జీ,జియో థర్మల్ ఎనర్జీ వంటి వైవిధ్యమైన వాటిపై కేంద్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని, పరిశోధనలు జరగాల్సి ఉందని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.భవిష్యత్తులో ఏస్సీసీఏల్ విదేశ్ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి అవసరమని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.సింగరేణిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి,ఉత్పత్తి పెంపుదలకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపడితే, సంపూర్ణ సహకారం అందిస్తే సంస్థ ఆర్థికంగా పురోగమించడంతో పాటుగా దేశ ఇంధన భద్రతకు దోహదపడుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955